VISALAANDHRA Phone 5301 ఉదయం ★★ Regd No. H. 201

"విశాలాంధ్ర"
చందా వివరాలు
దినపత్రిక 12 పైసలు, ఆదివారం సంచిక 15 పైసలు

	ఏజంటుద్వారా		పోస్టుద్వారా
సంవత్సరానికి	రు. 44–00	....	రు. 58–00
6 నెలలకు	22–00	....	29–00
3 నెలలకు	11–25	....	14–50
నెలకు	3–75	....	5–00

విశాలాంధ్ర

నంపుటి 18 సంచిక 272] విజయవాడ 6—1—1969 సోమవారం [4 పేజీలు 12 పై.

INFORMATION CENTRE ANDHRA PRADESH HYDERABAD
702918

33,814 టన్నుల జపాన్ పడవ మునక

టోక్యో జనవరి 5

ముడి ఖనిజాలను రవాణాచేసే 33,814 టన్నుల బరువుగల జపాన్ పడవ ఒకటి నేడు తుపాన్ లో చిక్కుకొని టోక్యోకు ఆగ్నేయంగా 450 కి.మీ. మీటర్ల దూరంలో మునిగిపోయింది.

ఈ పడవకు చెందిన 31 మంది సిబ్బందిని మాత్రం రక్షించామని నౌకా విషయాల రక్షక సంస్థ తెలిపింది. మిగతా సిబ్బంది వివరాలు తెలియరాలేదు

కేంద్ర, రాష్ట్ర సంబంధాలపట్ల ముఖ్యమంత్రుల అసంతృప్తి

యు.ఎన్.ఐ. విలేకరికి కేరళ, ఆంధ్ర, ఒరిస్సా ముఖ్యమంత్రుల ఇంటర్వ్యూ

న్యూఢిల్లీ, జనవరి 5

కేరళ మార్క్సిస్టు ముఖ్యమంత్రి శ్రీ నంబూద్రిపాద్‌తో పాటు, ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్‌ముఖ్యమంత్రి శ్రీబ్రహ్మానందరెడ్డి, ఒరిస్సా స్వతంత్ర పార్టీ ముఖ్యమంత్రి శ్రీ ఆర్. ఎన్. సింగ్ దేవ్ కూడా రాష్ట్రాలకూ, కేంద్రానికి మధ్యగల సంబంధాల పట్ల తమ అసంతృప్తిని వెల్లడించారు.

యు. ఎన్. ఐ. విలేకరి విడి విడిగా యిచ్చిన యింటర్వ్యూలలో వారు ముగ్గురూ వేరు వేరు దృక్పథాలలో తమ అసంతృప్తిని వ్యక్తం చేశారు.

భారత రాజ్యాంగంలో ఏర్పరచబడిన ఫెడరల్ విధానం పట్ల మన దృక్పథం మారాలని కేంద్ర ఉద్యోగుల సమ్మె సందర్భంగా యీ అవసరం మరింతగా వ్యక్తమైందని శ్రీ నంబూద్రిపాద్ అన్నారు.

ఫెడరల్ వ్యవస్థ భాగానే పనిచేస్తున్నదనీ, రాష్ట్రాలకూ - కేంద్రానికి మధ్య మరింత సామరస్య పూర్వకమైన సంబంధాలు ఏర్పడేందుకు కృషి జరగాలని శ్రీ సింగ్‌దేవ్ అభిప్రాయ పడ్డారు.

ప్రస్తుత వ్యవస్థను ఫెడరల్ వ్యవస్థ అనే దానికన్న యూనిటరీ వ్యవస్థ అనడమే సముచితంగా తోచుతుందని శ్రీ బ్రహ్మానందరెడ్డి అన్నారు.

చతుర్థ పంచవర్ష ప్రణాళిక కేంద్రం-రాష్ట్రాలూ

ప్రజలపై క్రొత్త భారాలు మోపకుండా చతుర్థ ప్రణాళికకు అవసరమైన వనరులను సాధించటం రాష్ట్రాలకు సాధ్యంకాదనీ, గ్రామీణ డిబెంచర్ల జారీ, విద్యుత్తు, ఎక్సైజు, ఆటమీరేట్లను పెంచటంద్వారా ఒరిస్సా అదనపు ఆదాయ సంపాదనకు పూనుకోవచ్చునని ఒరిస్సా ముఖ్యమంత్రి అభిప్రాయపడ్డారు.

వనరుల సేకరణ సాధ్యమేననీ, అయితే సదైన ప్రణాళికా రచనఅవసరమనీ, ప్రత్యక్ష వన్నులకు పూనుకోకుండా ప్రజలనుండి పెట్టుబడుల రూపంలో విధులను సేకరించవచ్చునని శ్రీ బ్రహ్మానందరెడ్డి అన్నారు.

ప్రస్తుత ప్రభుత్వ విధానాలు మారవనే యీ సమస్యా పరిష్కారం దుస్సాధ్యమన్న తన అభిప్రాయాన్ని శ్రీ నంబూద్రిపాద్

(మిగతా 2 వ పేజీలో)

శాశ్వత కరువు నివారణ చర్యలకై డిమాండ్
రాజస్థాన్ లో

జైపూర్, జనవరి 5

కరువు నివారణకు కేటాయింపబడిన మొత్తంలో మూడవవంతు శాశ్వత కరువు సమస్య పరిష్కారానికి వెచ్చించ వలసిందిగా యస్. యస్. పి. రాజస్థాన్‌శాఖ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు నేడు విజ్ఞప్తి చేసింది

కరువు నివారణకు చర్యలు తీసుకోవడంలో గత 20 సంవత్సరాలుగా రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందని యస్. యస్. పి తీర్మానంలో తెలియజేసింది.

రాష్ట్రంలో కరువు కరాళంగా గురైన ప్రాంతాల్లో క్రొత్తబావులు తవ్వించాలనీ, పాత వాటిలో పూడికతీయించాలనీ, త్రాగేనీటికి చెరువులు తవ్వించాలనీ సూచించింది.

గ్రామాలను, పట్టణాలనుకలుపుతూ, రాజస్థాన్ కాలవ, గాంగ్‌కాలవ, సవాయ్‌కాలవల మంటి పైప్‌లైన్లు వెయ్యాలని కోరారు.

అంతర్జాతీయ పత్రికా ప్రదర్శన
రాజస్థాన్‌లోని బిల్వారాలో

బిల్‌వారా, జనవరి 5

స్థానిక వారపత్రిక "బిల్వారా సందేశ్" జనవరి ఆఖరివారంలో అంతర్జాతీయ వార్తా పత్రికల, మాగజీన్ల ప్రదర్శనను ఏర్పాటు చేసింది.

ఈప్రదర్శనలో భారతీయవార్తాపత్రికలకు, మాగజీన్లకు ఒక ప్రత్యేక స్థలం కేటాయించింది.

రాజస్థాన్‌లో యిటువంటి ప్రదర్శన జరగడం యిదే ప్రథమం. ప్రపంచంలోని నలుమూలలనుండి కనీసం 2000 వార్తాపత్రికలు, మాగజీన్లప్రదర్శనలో ప్రదర్శింప బడతాయని నిర్వాహకులు భావిస్తున్నారు.

వేడినీటిలో కరిగే తేయాకు బిళ్ళలు

కొలంబో, జనవరి 5

సింహళానికి చెందిన ఒక తేయాకు తోటయజమాని క్రొత్త రకం టీని అభివృద్ధి చేశారు.

తేయాకునుండి బిళ్ళల రూపంలో యిది తయారు చేయబడింది. ఆ టీ బిళ్ళలు వేడినీటిలో వెయ్యగానే కరిగిపోతాయి.

ప్రభుత్వ అంగీకారంపై యీ క్రొత్త రకం టీ బిళ్ళలను తయారు చేసేందుకు ఒక ఫ్యాక్టరీని నెలకొల్పేందుకు ప్రయత్నాలు జరుగుతున్నట్లు తెలియజేయబడింది.

పరిపాలనలో
ప్రజల భాగస్వామ్యంపట్ల సివిల్ అధికార్ల వ్యతిరేకత
పరిపాలనా సంస్కరణల కమిటీ పరిశీలక బృందం వెల్లడి

న్యూఢిల్లీ, జనవరి 5

అభివృద్ధి కార్యక్రమాల విషయంలో ప్రజల భాగస్వామ్యాన్ని ప్రోత్సహించటం అవసరమని గుర్తించినప్పటికీ, సివిల్ అధికారుల్లో 87 శాతం మంది ఆ మార్పును సాధించటానికి ముందుకు రావటంలేదనీ, వారిలో యింకా బానిసత్వ కాలం నాటి దాష్టిక ప్రవృత్తే కొనసాగుతోందనీ యిటీవల జరిగిన ఒక పరిశోధనలో వెల్లడైంది.

ప్రణాళిక కార్యక్రమాల అమలుపట్ల ప్రజల అనాసక్తి కలిగించటంలో ప్రతి బంధకమయ్యే సివిల్ అధికారుల యీ దాష్టిక ప్రవృత్తి ఉన్నతాధికారులలో అధికంగా కన్పిస్తోందని కూడా వెల్లడైంది.

పరిపాలనా సంస్కరణల సంఘం తరపున డాక్టర్ వి. ఎ. పాయ్, పనందీకర్, శ్రీ యస్. యస్. క్షీర సాగర్‌లు జరిపిన పరిశీలనలో యీ విషయం వెల్లడైంది.

ప్రణాళికలకు సంబంధించిన అభివృద్ధి కార్యక్రమాల నిర్వహణలో సివిల్‌అధికారుల ప్రవర్తన తీరు తెన్నులకు సంబంధించిన ఈ పరిశోధన క్రమంలో 723 మంది 1 2.3వ తరగతి వ్యవసాయ, పారిశ్రామిక శాఖోద్యోగులను శ్రీయుతులు పనందీకర్, క్షీరసాగర్‌లు యింటర్వ్యూచేసి, ప్రత్యేకంగా తయారుచేసినప్రశ్నావళికిసమాధానాలు పొందారు

మొత్తం సివిల్ అధికారుల్లో సివిల్ ఉద్యోగుల్లో 32 శాతం మంది నియమ, నిబంధనలను పట్టువిడుపులు లేకుండా, కాదనకుండా అమలుజరపాలని కోరేవారనీ, మిగిలినవారు అలాకాకుండా ఫలితాలకు ప్రాధాన్యమిచ్చే రకమనీ యీ పరిశోధనలో వెల్లడైంది.

ఈ పరిశీలనలో మరో చిత్రమైన విషయం బయటపడింది. తక్కువవిద్యార్హతలు కలిగి, క్రింది శ్రేణిలో ఉండే ఉద్యోగులకన్న ఉన్నత విద్యార్హతలు కలిగి, ఉన్నత స్థాయిలో ఉన్న ఉద్యోగులే ఫలితాలకు ప్రాధాన్యతనిచ్చి, పట్టువిడుపులు కలిగియుంటున్నారు. సివిల్ ఉద్యోగుల్లో 47 శాతంమంది బాధ్యతాస్వీకరణకు వ్యతిరేకంనీ, 70 శాతం మంది శక్తిసామర్థ్యాలు పూర్తిగా వినియోగం కావటంలేదనీ యీ పరిశోధనవల్ల తేలింది.

ఉన్నతాధికారులు తమకు తగినంత బాధ్యతను అప్పగించడంలేదని 65 శాతం ఉద్యోగులు తెలిపారు.

కార్యదీక్ష, కార్యదక్షతకాక, కాకావట్టడమే ఉన్నతపదవికి సాధనమార్గమని చాలామంది ఉద్యోగులు భావిస్తున్నట్లుకూడా ఈ పరిశోధనవలన తేలింది.

ఒకవంక ఇన్ని లోపాలున్నప్పటికీ మరోవంక అధికారుల్లో అభివృద్ధి కార్యక్రమాల పట్లవచ్చినఆరోగ్యకరమైనమార్పుసంతృప్తి కలిగిస్తున్నట్లు పరిశీలనా నివేదిక తెలిపింది.

శుక్రగ్రహంపై వీనస్-5
సోవియట్‌చే ప్రయోగం

మాస్కో, జనవరి 4

సోవియట్ యూనియన్ నేడు శుక్రగ్రహంవైపు ఉపగ్రహాన్ని ప్రయోగించింది.

ఈ అంతరిక్ష ఉపగ్రహానికి వీనస్-5 అని పేరుపెట్టినట్లు టాస్ ప్రకటించింది.

సుమారు 15 కోట్ల 50 లక్షల మైళ్ళ దూరం అంతరిక్షంలో ప్రయాణంచేసి, ఈ ఉపగ్రహం శుక్రగ్రహంమీద మెల్లిగా దిగుతుందని టాస్ తెలిపింది.

1967 అక్టోబరులో సోవియట్ యూనియన్ వీనస్-4 ఉపగ్రహాన్ని ప్రయోగించి జరిపిన పరిశీలనల కొనసాగింపు నిమిత్తమే ప్రస్తుతం ప్రయోగించబడిన వీనస్ 5 ఉపగ్రహం ఉద్దేశించ బడినట్లు తెలిపింది.

ఉగ్రవాద పార్టీకి రాజీనామాలు
నల్లగొండ జిల్లా గట్టుప్పలలో

హైదరాబాదు, జనవరి 5

నల్లగొండ జిల్లాలోని గట్టుప్పల్ గ్రామ ఉగ్రవాదులు, ఉగ్రవాదపార్టీ జరుపుతున్న దుండగుడు చర్యలను ఖండించి, దానితో తమ సంబంధాలను వదలుకుంటూ తీర్మానించారు.

భారత కమ్యూనిస్టు పార్టీ మహానభ పాటాన్లో ఆమోదించిన తీర్మానాల ప్రకారం నడుచుకుంటామని తీర్మానించారు.

గట్టుప్పల గ్రామంలో జనవరి 3 వ వారం సర్వసభ్య సమావేశం జరిపి, పై తీర్మానం చేశారు. సమావేశానికి శ్రీ పి. పత్తిరెడ్డి అధ్యక్షత వహించారు. సమావేశానికి జిల్లా కమ్యూనిస్టుసమితి కార్యదర్శి శ్రీ టి. ధర్మభిక్షం. కార్యదర్శివర్గ సభ్యులు శ్రీ టి. జనార్దనరెడ్డి, శ్రీ పి. జంగారెడ్డి (తాలూకా నాయకులు) హాజరయ్యారు.

ఎయిర్ ఇండియా హోటళ్లు
భారత ప్రధాన నగరాలలో

న్యూఢిల్లీ, జనవరి 5

న్యూఢిల్లీ, బొంబాయి, కలకత్తా, మద్రాసులలో అన్నివసతులుగల పెద్దపెద్ద హోటళ్ళను నిర్మించాలని ఎయిర్ ఇండియా ఎత్తకం పేస్తోంది. ప్రయాణీకుల సంఖ్య దాగా పెరిగిపోతున్న దృష్ట్యా యీ హోటళ్ళ నిర్మాణాన్ని తలపెట్టింది 1971 నాటికి ఎయిర్ ఇండియా దగ్గరికి జంబో జెట్లు సమకూర్చేటప్పటికి యీ హోటళ్ళ నిర్మాణం కూడ పూర్తవుతుంది.

ఎయిర్ ఇండియా ప్రయాణీకులకు సకాలంలో, త్వరగా సర్వీసు చెయ్యడానికి, మరోవైపు యాత్రలను అభివృద్ధిపరచేందుకు వీలుగా యీ హోటళ్ళ పథకం రూపొందించబడిందని ఎయిర్ ఇండియా ఉత్తరమండల మేనేజర్ నరసింగ్ తెలియచేశారు.

నాగర్‌కోయిల్ ఎన్నికలు

కాంగ్రెస్ దుండగుల చేతుల్లో డి. ఎం. కె. కార్యకర్త మృతి

నాగర్‌కోయిల్, జనవరి 5

గత రాత్రి యిక్కడి కాంగ్రెస్ కార్యకర్తలు బెట్టింగ్‌లో కొట్టినందువల్ల శ్రీ కృష్ణన్ అనే డి. ఎం. కె. కార్యకర్త అక్కడి కక్కడే మరణించాడు. మరో డి ఎం. కె. కార్యకర్త తీవ్రంగా గాయపడ్డాడు.

ఈఘటన బహిరంగసంఘటన ఎన్నికల కార్యాలయం ముందు జరిగింది.

ఈ దుర్ఘటన స్థలానికి పోలీసు బృందం వచ్చి దర్యాప్తు సాగిస్తున్నది. ఎన్నికల ప్రచారం ప్రారంభమైనప్పటినుండి ఇంతవరకు 2000 మందిని అరెస్టు చేయడం జరిగింది.

ఎన్నికలు జరిగేందుకు ప్రశాంత వాతావరణం కల్పించాలని మంత్రి శ్రీ కరుణానిధి ప్రజలను కోరారు. డి. ఎం కె. సంఘటనలు జరిగిన స్థలానికి రావడం వల్ల పోలీసులు సరియైన పద్ధతుల్లో చర్య తీసుకోవడం లేదని తమిళ నాడ్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఆరోపించారు.

గాలిలో విమానం ప్రేలి 52 మంది దుర్మరణం
—లండన్ విమానాశ్రయంవద్ద

లండన్, జనవరి 5

అఫ్ఘన్ ఎయిర్‌లైన్స్‌కు చెందిన విమానం ఒకటి లండన్ విమానాశ్రయంలో దిగుతుండగా గాలిలోనే పేలి 52 మంది దుర్మరణం పాలయ్యారు.

గాయపడిన 15 మందిని ఆస్పత్రిలో చేర్చారు.

పేలిన విమానం విమానాశ్రయ సమీపంలోని యింటిపై పడి ఆ యింటికి నష్టం సంభవించింది. రన్‌వేకి 1½ మైళ్ళ దూరంలో యీవిమానంకూలింది.

విమానాశ్రయం సమీపంలోని హార్లీ పట్టణంలో ఒక యింటిపై ఆ విమానం కూలిందని ప్రత్యక్షంగా చూసిన ఒక వ్యక్తి తెలిపారు.

కొంతమంది అక్కడినుంచి సురక్షితంగా బయటపడ్డారు. అందులో ఒక బాలికకూడా ఉన్నది.

విమానప్రమాదం జరగగానే ఆ ప్రదేశానికి 25 అంబులెన్సులు, 50 మంది అగ్నిమాపక దళాల సభ్యులు వెళ్ళారు.

శిథిలమైన గృహంలోని వారిలో ఎంత మంది మృతి చెందిందీ తెలియరాలేదు. అయితే మంటలు విస్తృతంగా వ్యాపించాయి

విమాన కెప్టెన్ సురక్షితంగా బయటపడిన వారిలో ఉన్నారని విశ్వసనీయంగా తెలుస్తున్నది.

రన్నింగ్ సిబ్బందికి అలవెన్సుల పెంపకం
రైల్వే బోర్డు నిర్ణయం

న్యూఢిల్లీ, జనవరి 5

వివిధ తరగతులకు చెందిన సుమారు లక్షమంది రైల్వే రన్నింగ్ సిబ్బందికి 1968 డిసెంబరు 1 నుండి అదనపు వేతనాలు లభిస్తాయి. డ్రైవర్లు, మోటారుమెన్, గార్డులు, ఫైర్‌మెన్, అసిస్టెంటు డ్రైవర్లు, బ్రేక్స్‌మెన్, షంటర్లకు రైల్వేబోర్డు నిర్ణయం మేరకు అదనపు రన్నింగ్ అలవెన్సు లభిస్తుంది.

అలవెన్సు నిబంధనల పునర్నిర్ణయానికై సెషన్‌లలో పని చేసే వివిధ తరగతుల నియమింపబడిన డిపార్టుమెంటల్ కమిటీ చేసిన సిఫార్సులను, రైల్వేబోర్డు, ఇండియన్ రైల్వేమెన్స్ జాతీయ ఫెడరేషన్‌తో వివరంగా చర్చించి తుదిరూపం యిచ్చింది. వివిధ దసంలో పేర్కొనబడింది.

సిబ్బందికి వారు చేసిన పనిని బట్టి ప్రోత్సాహం యివ్వాలనికూడా పునర్నిర్ణయించబడిన రంగా చర్చించి తుదిరూపం యిచ్చింది. వివిధ

తేయాకు కార్మికులపై పని భారం హెచ్చింపు
సమగ్ర నివేదికను సమర్పిస్తూ అధ్యయన బృందం హెచ్చరిక

న్యూఢిల్లీ, జనవరి 5

తేయాకు పరిశ్రమలో ప్రస్తుతం కార్మికులపై పెంచబడుతున్న పనిభారం మూలంగా తీవ్ర నిరుద్యోగ ప్రమాదం ఏర్పడుతుందని తేయాకు పరిశ్రమ విషయాల అధ్యయన బృందం హెచ్చరించింది.

అధునాత నపద్ధతులు అవలంబించడం ద్వారా ఉద్యోగ అవకాశాలు తగ్గిపోతాయని కార్మికులు వెల్లడించిన ఆందోళన న్యాయసమ్మతంగా వున్నదని జాతీయ లేబర్ కమిషన్ ఏర్పాటుచేసిన ఈ బృందం అభిప్రాయపడింది.

ఎగుమతుల పెంపుదల దృష్ట్యా పరిశ్రమ అధునికీకరణ అవసరమైనా, ఇది ఒక క్రమబద్ధంగా జరుగాలనీ కార్మికుని స్థానంలో యంత్రాన్ని ప్రవేశపెట్టి వర్ధింప నలిగినా గస్థానంకు కార్మికులను గురిచేయకూడదని ఈ బృందం తెలిపింది

ఈ బృందం సమర్పించిన నివేదిక నేడు ప్రచురింపబడింది.

తేయాకు పరిశ్రమలో అదనంగా వున్నారనే అందరాతో తొలగించే నిబ్బందికి ప్రస్తుత ఆర్థిక స్థితిలో ప్రత్యామ్నాయ ఉద్యోగాలు ఏవీ లభించవనీ, అందువల్ల కార్మికులను తొలగించే చర్యను పూర్తిగా వదలుకోవాలని ఈ బృందం సిఫారసు చేసింది.

1965 లో ఈ పరిశ్రమలో 10,17,989 కార్మికులు వుండగా, 1964 లో వీరిసంఖ్య 818,788 కు తగ్గిపోయింది. ఈ నివేదికలు టీ బోర్డు ప్రకటించినదే.

ఈ తగ్గింపు ఎక్కువగా అస్సాం, పశ్చిమ బెంగాల్ రాష్ట్రాలలో జరిగింది.

కార్మికుల దయనీయ స్థితి

ఈ పరిశ్రమనుసంబంధించిన కార్మికులు, వారి కుటుంబాలు, పిల్లలు యావత్తు మంది పని చేసినా వారి భృతికి సరి పోవటం లేదని కార్మికుల ప్రతినిధులు అధ్యయన బృందానికి తెలిపారు.

తోటలలోనూ, ఉత్పత్తి సందర్భంగాను కార్మికులను తగ్గించడమే కాకుండా, ఈ తగ్గింపు మేనేజీరియల్ సిబ్బందిలో కూడా జరుగుతున్నది.

తేయాకు రంగంలో వున్న ఈ తోటలలో పనిచేసే కార్మికులు గతశతాబ్దంలో ఇక్కడికి వచ్చి స్థిరపడిపోయారనీ, తమ ప్రాంతాలలో వీరికి సంపూర్ణంగా సంబంధాలు కోల్పోయినందువల్ల తిరిగి వెళ్ళిపోలేరనీ, వారి పిల్లలు కూడా తేయాకు పరిశ్రమలో జీవనవృత్తి సంపాదించుకునేందుకు ప్రయత్నించడం సహజమేనని ఆ నివేదిక తెలుపుతోంది.

ఈ తేయాకు పరిశ్రమలు వున్నచోట యితర పరిశ్రమలు ఏవీలేవనీ, అందువల్ల ఈ పరిశ్రమనుండి తొలగించిన వారికి ఉద్యోగావకాశాలు ఏమాత్రం లభించకపోవడమే కాకుండా చివరకు తేయాకు పరిశ్రమకు కూడాప్రమాదం ఏర్పడేస్థితి రావచ్చునని అధ్యయనబృందం వివరించింది.

తేయాకు పరిశ్రమలోగల ప్రాంతాల్లో కార్మికుల పిల్లలకు సాంకేతిక శిక్షణా సంస్థలను ఏర్పాటు చేయాలనీ, అవి వారి వివిధ వ్యత్తుల కు ఇతర పరిశ్రమలకు మళ్ళించేందుకు తోడ్పడగలవని ఆ నివేదికలో తెలుపబడింది.

కార్మికులను పర్యవేక్షణలో తమ పరిశ్రమల్లో నియమించుకోకుండా తాత్కాలిక పద్ధతుల

(మిగతా 2 వ పేజీలో)

ఉదయపూర్‌కు ఇరాన్ రాజదంపతుల ఆగమనం

ఉదయపూర్, జనవరి 5

ఇరాన్ రాజు షా, రాణి పాలా నేడు ఢిల్లీ నుండి ప్రత్యేక విమానంలో యిక్కడికి చేరుకున్నారు. విమానాశ్రయంలో ఉదయపూర్ రాజు, రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ మోహన్‌లాల్ సుఖాడియా ప్రభృతులు వారికి ఘనమైన స్వాగతమిచ్చారు.

కృష్ణా జిల్లాలో చురుకుగా ధాన్య సేకరణ

మచిలీపట్టణం, జనవరి 5

కృష్ణాజిల్లాలో ధాన్యసేకరణ చాలా చురుకుగా జరుగుతున్నట్లు జిల్లా సప్లై అధికారి శ్రీ టి. మునిరత్నం తెలియ జేశారు.

కొంతమంది రైతులుమాత్రం వరదలు, తుపానువల్ల పంటలు దెబ్బతిన్నాయనే సాకుతో ధాన్యం లెవీలను దాటవేస్తున్నారని ఆయన చెప్పారు.

ధాన్యం లెవీలను చెల్లించని ఉత్పత్తిదారులపై జనవరి 15 నుండి ప్రాసిక్యూషన్లు అమలు జరుపుతామని అన్నారు.

భారత్-పాక్ లమధ్య చర్చల కవకాశం
కామన్వెల్త్ ప్రధానుల సమావేశసందర్భంలో

కరాచీ, జనవరి 4

కామన్‌వెల్త్ ప్రధానుల సమావేశం సందర్భంగా, భారత్ - పాక్ దేశాల ప్రతినిధుల మధ్య కామన్‌వెల్త్ సమావేశం వెలుపల సంప్రదింపులు జరిగే అవకాశం వుందని పాకిస్తాన్ విదేశాంగమంత్రి అర్షద్ హుస్సేన్ నేడిక్కడ అన్నారు.

అధ్యక్షులు అయూబ్ ఖరవున శ్రీహుస్సేన్ పాకిస్తాన్ ప్రతినిధిగా కామన్‌వెల్త్ ప్రధానుల సమావేశానికి హాజరవుతారు.

ఇంతవరకు భారత ప్రధానితో చర్చల విషయమై ఏర్పాట్లు జరగలేదని అన్నారు.

ఉభయ దేశాల ప్రతినిధులూ జనవరి 8 వ తేదీ ఒకే హోటల్ కాట్టి, ఇందిరాగాంధీని కలుసుకోడానికి చాలా అవకాశాలు వుంటాయన్నారు.

ఉభయ దేశాల మధ్య సమస్యల పరిష్కారానికి ఒక యంత్రాంగాన్ని ఏర్పాటు చేయాలన్న ఇందిరాగాంధి సూచనపై పాక్ మంత్రి వ్యాఖ్యానించడానికి తిరస్కరించారు.

కామన్‌వెల్త్ ప్రధానుల సమావేశంలో అయిదు దేశపు తాము సాధ్యమయినంత హెచ్చు మద్దతు యిస్తామని చెప్పారు.

ఇందిరాగాంధి లండన్ పయనం

న్యూఢిల్లీ, జనవరి 5

కామన్‌వెల్త్ ప్రధానుల సభలో పాల్గొనటానికి ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి నేడు ఉదయం ఢిల్లీనుంచి లండన్ బయలుదేరి వెళ్ళారు.

ఆమె వెంట విదేశాంగశాఖ స్టేట్ మంత్రి శ్రీ వి ఆర్. భగత్, విదేశాంగశాఖ ఉన్నతాధికారులు, ప్రధాని కార్యదర్శి శ్రీ పి. యన్. హక్సర్ వున్నారు.

ప్రధాని ఒక వారంపాటు లండన్‌లో వుంటారు.

రోడీషియా, ప్రపంచ ఆరోగ్య పరిస్థితి గురించి, సంపన్నదేశాలకు, పేద దేశాలకు మధ్య అఘాతం గురించి ప్రధానంగా చర్చలు జరుగుతాయి

(మిగతా 2వ పేజీలో)

మరాఠీ భాషాభివృద్ధికి రు. 1 కోటి కేటాయింపు

వార్ధా, జనవరి

వచ్చే ఐదు సంవత్సరాలలోను మరాఠీ భాష అభివృద్ధికి ముమారు కోటి రూపాయలు ఖర్చుపెట్టాలని మహారాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది.

మహారాష్ట్ర విద్యామంత్రి శ్రీ ఎం. డి. చౌదరీ నిన్న నిక్కడ పై విషయం ప్రకటించారు.

విశాలాంధ్ర
సంక్రాంతి ప్రత్యేక సంచిక
జనవరి 14 సంక్రాంతి పండుగ సందర్భంగా
'విశాలాంధ్ర' ప్రత్యేక సంచికగా ఆకర్షణీయంగా వెలువడుతుంది
వ్యాపారస్తులకు తమవ్యాపారాభివృద్ధికి ఈ ప్రత్యేక సంచిక ఎంతో విలువైనదని ఎప్పటి మాదిరి ప్రకటనకర్తలు ఈ సంచికకు సహకరిస్తారని ఆశిస్తున్నాము
పాఠకులు, ఏజెంట్లు, తమ తమ కాపీలను ముందుగా రిజర్వు చేసుకోగోర్తాం
—మేనేజరు

విశాలాంధ్ర

1969, జనవరి 6 సోమవారం

నిజలింగప్ప నిజరూపం!

ఐక్యసంఘటన మంత్రివర్గానికి వ్యతిరేకంగా కేరళ రాజధాని త్రివేంద్రంలో కాంగ్రెస్ అధ్యక్షులు నిజలింగప్ప నాయకత్వాన పదివేలమంది ప్రదర్శన జరిపారు. రాష్ట్ర కాంగ్రెసు నాయకుల 35 రోజుల పాదయాత్ర అనంతరం ముక్తాయింపుగా ఈ ప్రదర్శన జరిగిందని యు. యన్. ఐ. వార్త తెలుపుతున్నది.

ప్రజాస్వామ్య సమాజంలో అసమ్మతి ప్రదర్శనలు జరిపేందుకు, అన్యాయాలను నిరశించేందుకు, తమ వాంఛలను ప్రకటించేందుకు ప్రతివారికీ హక్కు వుంది. కేరళ కాంగ్రెసు వాదులకున్న వూరేగింపు హక్కును ప్రజాస్వామ్యవాదు లెవ్వరూ అధిక్షేపించరు. కాని నిజలింగప్పలాంటి బాధ్యతగల కాంగ్రెసు అధినేత స్వయంగా హాజరైన వూరేగింపులో ఇచ్చిన నినాదాల తీరు ఎలావుందో చూడండి!

"ఇ. ఎం. ఎస్. ను హత్య చేయండి! రాష్ట్రాన్ని పరిపాలించే హక్కు ఆయనకు ఏమి వున్నది?"

"గూండా నాయకుడా గోపాలన్! నీ సంగతి తేల్చుకుంటాం! పోలీసు విధులను గోపాలసేన చేబడితే దానిని వెన్నుపోటు పొడుస్తాం!"

అంటూ నినాదా లిచ్చారని వార్తాసంస్థ స్పష్టంగా తెలియజేసింది. కేంద్ర ప్రభుత్వంలోనూ, పెక్కు రాష్ట్రాలలోనూ అధికారంలోవున్న కాంగ్రెసు పార్టీ అధ్యక్షుని సమక్షంలో బాహాటంగా దౌర్జన్యాన్ని హింసాకాండను రెచ్చగొట్టే నినాదాలివ్వడం క్షంతవ్యం కాదు. ఐక్య సంఘటన మంత్రివర్గమున్న కేరళలో కాంగ్రెసు వారిలా చేస్తే, ప్రతీకారంగా కాంగ్రెసు మంత్రి వర్గాలున్నచోట్ల ప్రతిపక్షాలు కూడ ఇదే విధానాన్ని అనుసరించితే ఏమవుతుంది? అంతర్యుద్ధానికీ దౌర్జన్యకాండకు పిలుపు యిచ్చారని కాంగ్రెసు నాయకమ్మన్యులంతా గగ్గోలు పెట్టరా?

హత్య చేయండనే నినాదాలతో వూరేగింపు జరపడమంటే ప్రజాస్వామ్య విధానాలకు తిలోదకాలిచ్చి, నియంతృత్వ స్థాపనకు సంసిద్ధమవడమే కాగలదు! హిట్లరు అధికారంలోకి రాగానే 'యూదులను హతమార్చండని' నాజీ మూకలను రెచ్చగొట్టిన చందంగానే కాంగ్రెసు అధ్యక్షుడు నిజలింగప్ప వ్యవహరించుతున్నారు.

అందుచేత ప్రజాస్వామ్య వాదులంతా త్రివేంద్రంలో కాంగ్రెసు ప్రదర్శకుల ఉన్మాద చర్యను ఖండించుతారని ఆశించుతున్నాం. కేరళలో మార్క్సిస్టులపైన అసమ్మతి ప్రదర్శించే సాకుతో హింసాకాండను రెచ్చగొట్టే ప్రయత్నం, భారత ప్రజాస్వామ్యానికేముప్పు తెస్తుందని హెచ్చరించాలసివుంది.

అమానుషం : సిగ్గుచేటు

మహబూబ్‌నగర్ జిల్లా కల్వకుర్తి పోలీసుస్టేషనులో నవంబరు 16 వ తేదీన గీత కార్మికులపై జరిపిన అమానుష కాండ నైజాం నవాబు పరిపాలనను గుర్తుచేస్తున్నది.

ఐ. యన్. టి. యు. సి. నాయకులు, కాంగ్రెసు పార్లమెంటు సభ్యులు శ్రీ జి. వెంకటస్వామి ఈ దారుణ ఉదంతాన్ని గురించి చేసిన ప్రకటనను నిన్న ప్రచురించాం. ఆ దౌర్భాగ్య చర్యలను పునరుల్లేఖించడం మానవ నాగరికతకే అవమానకరంగా భావించుతున్నాం. అందుకే వివరణతో మా కలాన్ని కలుషితం చేయదలచలేదు.

పోలీసుశాఖకే సిగ్గుచేటయిన పై ఉదంతాన్ని గురించి తక్షణం విచారణ జరపాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరిస్తున్నాం. కిరాతక చర్యలకు బాధ్యులైన వారిని తక్షణం బర్తరఫ్ చేయాలని కోరుతున్నాం.

డా. భగవాన్‌దాస్ సంస్మరణార్థం తపాలా బిళ్ళలు

న్యూఢిల్లీ, జనవరి 5

ప్రముఖ తత్వవేత్త డాక్టరు భగవాన్‌దాస్ సంస్మరణార్థం ఆయన శతజయంతి సందర్భంగా ఈ నెల 12 న 20 పైసల తపాలా బిళ్ళలను విడుదల చేస్తారు.

బిళ్ళకు డిజైనులో వుంటే ఈ స్టాంపు ఎరుపు బూడిదరంగులో వుంటుంది.

దేశప్రగతికి ఇంజనీర్ల బాధ్యత

శ్రీ టాండన్ విజ్ఞప్తి

హైదరాబాదు, జనవరి 5

పారిశ్రామిక విప్లవాన్ని సమన్వయం కుదిర్చే బాధ్యతను స్వీకరించి దేశ అభివృద్ధికి తోడ్పడాలని స్టీల్ ట్రేడింగ్ కార్పొరేషన్ అధ్యక్షుడు శ్రీ పి. ఎల్. టాండన్ నేడు ఇక్కడ ఇంజనీర్లను విజ్ఞప్తి చేశారు.

ఇక్కడి ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇంజనీర్స్ 31 వ వార్షిక సర్వసభ్య సమావేశంలో మాట్లాడుతూ తమ సామర్థ్యంద్వారా దాగా అభివృద్ధిచెందే అవకాశాలు ఇంజనీర్లకు వున్నాయని ఆయన అన్నారు.

ప్రపంచ వ్యాప్తంగా పరిశ్రమలు అభివృద్ధి చెందుతున్న మూలంగా ఒకే పరిశ్రమలో వివిధ పనులలో సమన్వయం కుదిర్చే అవసరం ఎంతో వున్నదని ఆయన చెప్పారు.

ఇంగ్లీషు భాషలో తెలుగు కథా గుచ్ఛం

హైదరాబాద్, జనవరి 4

భారతదేశంలో ఒక భాషయందలి సాహిత్యాన్ని మరొక భాషలోకి అనువదించే కార్యక్రమం దేశంలో భావ సమైక్యత ఏర్పడ దానికి దోహదం చేస్తుందని కేంద్ర సమాచార శాఖా మంత్రి శ్రీ కె. కె. షా ఇంగ్లీషు భాషలోకి అనువదింపబడిన తెలుగు కథా సాహిత్య గ్రంథాన్ని నేడిచట ఆవిష్కరిస్తూ అభిభాషించారు.

ఈ గ్రంథాన్ని బొంబాయికి చెందిన వైకో ప్రచురణాలయం వారు ముద్రించారు. శ్రీ వి. పతంజలి, శ్రీ ఎ. మురళీధర్ తెలుగు కథలను ఇంగ్లీషులోకి అనువదించారు.

శ్రీ కె. కె. షా. ఉపన్యాసాన్ని ఆలిండియా రేడియో డైరెక్టర్ జనరల్ శ్రీ ఎ. కె. సేన్ గ్రంథావిష్కరణ సందర్భంలో చదివారు. కేంద్ర మంత్రివర్గ సమావేశంలో పాల్గొనే నిమిత్తం శ్రీ షా నిన్ననే ఢిల్లీ వెళ్ళారు.

శ్రీ షా ఉపన్యాసంలో ఈ క్రింది విషయాలు వున్నాయి:

"భారతీయ భాషలన్నీ అంతర్గతంగా సన్నిహిత సంబంధాలు కలిగివున్నాయి. భారత ప్రజలు వివిధ భాషలు మాట్లాడుతున్నప్పటికీ వారి ఆశయాలన్నీ ఒకటే.

తెలుగుభాష మధురమైన భాష అని శ్రీ షా అన్నారు.

ఈ సభకు ఆంధ్ర సాహిత్య అకాడమీ వారు ఏర్పరచారు.

సభకు అధ్యక్షత వహించిన హైకోర్టు న్యాయమూర్తి శ్రీ గోపాలరావు ఎక్బోటే మాట్లాడుతూ తెలుగు సాహిత్యాన్ని ఇంగ్లీషు భాషలోనికేగాక భారతీయ భాషలైన హిందీ, తదితర భాషలలోకి కూడా అనువదించాలని అన్నారు.

సమావేశ ప్రారంభంలో సాహిత్య అకాడమీ కార్యదర్శి శ్రీ డి. రామానుజరావు సదస్యులను ఆహ్వానించారు.

ఈ సందర్భంలో ప్రజా సంబంధశాఖ డైరెక్టర్ శ్రీ బి. కె. రావు కూడా ప్రసంగించారు.

అనువాదకులైన శ్రీ పతంజలి, శ్రీ మురళీధర్‌గారలు కూడా ప్రసంగించారు.

శ్రీ కె. రామగోపాలరావు వందన సమర్పణ చేశారు.

పెషావర్‌లో పరదా స్త్రీల ప్రదర్శన

లాహోర్లో డాక్టర్ల ఊరేగింపు

పెషావర్, జనవరి 5

రాజకీయ నాయకుల్ని విడుదల చేయాలని పాకిస్తాన్‌లో ప్రజాస్వామ్యాన్ని పునరుద్ధరించాలని కోరుతూ పరదాలు ధరించిన 60 మంది మహిళలు నిన్న పెషావర్ వీధుల్లో ప్రదర్శన జరిపారు.

లాహోర్‌లో రెండు ప్రభుత్వ అనుబంధాలకు చెందిన డాక్టర్లు తమ వేతనాలు పెంచాలని, స్వయం ప్రతిపత్తిగల వైద్య ఆరోగ్య సర్వీసును దేశంలో ఏర్పాటుచేయాలని కోరుతూ ఊరేగింపు జరిపారు. కరాచీ, పెషావర్‌లలోకూడా ఇటువంటి ప్రదర్శనలు జరిగాయి.

ఫిబ్రవరి 29 లోగా కార్మికుల కోర్కెలు ఆమోదించకపోతే ఆందోళన తప్పదని పెషావర్ ప్రాంతీయ కార్మిక సంఘం హెచ్చరించింది.

యు. పి. టీచర్ల సమ్మె విరమణ

లక్నో, జనవరి 5

ఉత్తరప్రదేశ్ సెకండరీ ఉపాధ్యాయసంఘం 35 రోజులుగా చేస్తున్న ఆందోళనోద్యమాన్ని ప్రభుత్వంతో కుదిరిన ఒప్పందంద్వారా నేడు విరమించింది.

కొఠారీ కమిషన్ సూచనలను అమలుపరచాలనీ, వేతనాలస్కేళ్ళు, కరువుభత్యం సమానంగా ఉండాలనీ కోరుతూ డిసెంబరు 2 వ తేదీన సెకండరీ ఉపాధ్యాయులు రాష్ట్ర వ్యాపిత నిరవధిక సమ్మెను ప్రారంభించిన విషయం విశాలాంధ్ర పాఠకులకు తెలిసినదే.

ఉత్తరప్రదేశ్ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికీ, ఉపాధ్యాయ ప్రతినిధులకూ మధ్య కుదిరిన నిర్ణయాలను ప్రభుత్వం వెంటనే అమలుపరుస్తుందని ఉపాధ్యాయ ప్రతినిధులు ఆశాభావం వెల్లడించారు.

తమ పోరాటానికి చేయూత నిచ్చిన రాజకీయ పార్టీలన్నింటికీ ఉపాధ్యాయులసంయుక్త సమావేశం కృతజ్ఞత తెలిపింది.

సమ్మె కాలంలో వెనుకబడిన పాఠ్య భాగాల బోధనకు మరింత కాలాన్నీ, శక్తినీ వినియోగించి ఉపాధ్యాయులు తమ వృత్తి గౌరవాన్ని నిలబెట్టు కోవాలని సంఘం ఉపాధ్యాయులకు విజ్ఞప్తి చేసింది.

సమ్మె సందర్భంగా అరెస్టు చెయ్యబడిన 20 వేలమంది ఉపాధ్యాయుల్లో నేడు 2000 మంది మాత్రమే జైళ్ళలో ఉన్నారనీ, వారుకూడ త్వరలోనే విడుదల చెయ్యబడతారనీ, ఉపాధ్యాయులపై ఇంకా వున్న కేసులు ఉపసంహరింపబడతాయనీ అధికార ప్రతినిధి తెలిపారు.

ఉత్తరప్రదేశ్‌లో 50 వేలమంది సెకండరీ ఉపాధ్యాయులు, హెడ్మాస్టర్లకు, ప్రిన్సిపాల్సుకూ వారి నెలసరి వేతనం రు. 15 నుండి రు. 40 వరకు పెరుగుతుందని యు. పి. సెకండరీ ఉపాధ్యాయ సంఘం నేడిక్కడ ప్రకటించింది.

గత సంవత్సరం ఆగస్టులో రాష్ట్ర

(మిగతా 3 వ పేజీలో

లఘు పరిశ్రమలకు రాయితీలు

పాతవాటికికూడా వర్తింప చేయాలని సూచన

[విశాలాంధ్ర విలేకరి]

విజయవాడ, జనవరి 5

జనవరి 1 వ తేదీ అనంతరం రాష్ట్రంలో ప్రారంభింపబడే చిన్నతరహా పరిశ్రమలకు ప్రభుత్వం ప్రకటించిన ప్రత్యేక సౌకర్యాలు, అంతకు పూర్వమే స్థాపింపబడి ప్రస్తుతం నడిచేస్తున్న చిన్న పరిశ్రమలకుకూడా అమలు జరపడం అవసరమని, లేకపోయినట్లయితే ప్రస్తుతం చిన్న పరిశ్రమలను నడుపుతున్న వారు దరలపోటీని ఎదుర్కొనాల్సివస్తుందనీ విజయవాడలోని ప్రముఖ లఘు పారిశ్రామిక వేత్తలు అభిప్రాయాన్ని వ్యక్తపరిచారు.

విశాలాంధ్ర విలేకరికిచ్చిన ఇంటర్వ్యూలలో వారు పై విధంగా తెలియపరిచారు.

పరిశ్రమలకు సంబంధించిన వివిధ శాఖలకు చెందిన 10 మంది అధికారులతో ఒక ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేయటంవంటి సౌకర్యాలను ప్రస్తావించి అవి కొత్తగా పరిశ్రమలు స్థాపించుకొనేవారికి ఉపయోగకరమే అయినప్పటికీ, ప్రభుత్వం ప్రకటించిన నీటి సరఫరా తగ్గింపురేట్లు తదితర సౌకర్యాలువల్ల కొత్తపారిశ్రామిక వేత్తలకు లభించే అదనపు సదుపాయాలు పెద్ద గణనీయమైనవికావని వారన్నారు.

నిజంగా ఈ సౌకర్యాలు చిన్న పరిశ్రమలకేనా?

"5 కోట్ల రూపాయలలోపు పెట్టుబడిగల పరిశ్రమలకు ఈ సౌకర్యాలు అమలు జరుపబడతాయన్న ప్రభుత్వ ప్రకటనను ప్రస్తావించి ఈ సౌకర్యాలను నిజంగా చిన్న పరిశ్రమల ప్రయోజనానికే ప్రభుత్వంతలపెట్టిందా అన్న అనుమానాన్ని వారు వ్యక్తపరిచారు.

చిన్న తరహా పరిశ్రమలకు పెట్టుబడి కొన్ని లక్షలను మించి ఉండనవసరం లేదు.

అయితే ఆ పెట్టుబడి ప్రమాణాన్ని ప్రభుత్వం రు. 5 కోట్ల వరకూ ఉండవచ్చునని పేర్కొనటంతో బహుశా ప్రభుత్వంగావించిన నిర్ణయం వెనక కొంతమంది వ్యక్తుల ప్రయోజనాలు ఉన్నవేమో అన్న అనుమానం కలుగుతున్నదని వారు అభిప్రాయపడ్డారు.

గాలికబుర్లు

"1956 లో పారిశ్రామిక వాడలను ప్రారంభించేముందుపైకం ప్రభుత్వం ఇదే విధంగా ఇప్పుడు చేసినట్లే ప్రకటనలను చేసింది. అప్పుడుకూడా పారిశ్రామికవేత్తలను మోసంచేసింది. ఇప్పుడు మేమంతా బాలా నిస్సహాయులై ఉన్నాం" అని విజయవాడలో ప్రస్తుతం చిన్న తరహా పరిశ్రమను నడుపుతున్న ఒకప్రఖ్యాత పారిశ్రామికవేత్త తీవ్ర అసంతృప్తిని ప్రకటించారు.

విద్యుత్‌ఛార్జీల సమస్య

ప్రస్తుతం ఆంధ్రలో చిన్న పరిశ్రమలకు ప్రాణాంతకంగా, విద్యుత్‌బోర్డు విద్యుత్‌చార్జీలను విధించటం ప్రారంభించింది.

ఏ చిన్న పరిశ్రమకైనా వెల్డింగ్ తదితరమైన పనులకు ఒక ట్రాన్స్‌ఫార్మర్ అత్యవసరం. అయితే అది మోటారుతో పనిచేసేది కాదుగాబట్టి పారిశ్రామిక యంత్రంగా పరిగణింపబడదు. అయినప్పటికీ ఇతర రాష్ట్రాలలో ఈ ట్రాన్స్‌ఫార్మర్లకు ఉపయోగించిన విద్యుత్‌ను పారిశ్రామిక వినియోగంగానే చేస్తారు. కాని ఆంధ్రలో విద్యుత్ బోర్డు ఈ రకపు విద్యుత్ వినియోగంపై అత్యధిక రేటు విధిస్తున్నది.

అంతేకాక ఇప్పుడొక కొత్త విధానం ప్రవేశపెట్టబడింది. దీనిప్రకారం ఒక పరిశ్రమలో వాడటానికి వీలైన అత్యధిక శక్తిని బట్టి చార్జీని నిర్ణయిస్తారు.

ఇందువల్ల అంత విద్యుత్‌ను ఆ పరిశ్రమ వినియోగించుకోకపోయినప్పటికీ ఆ రకానికి చెల్లించాల్సి ఉంటుంది. ఇందువల్ల 2 లేక 3 వేల రూపాయల పెట్టుబడితో

(మిగతా 3 వ పేజీలో)

ముఖ్యమంత్రుల అసంతృప్తి

(1 వ పేజీ తరువాయి)

పునరుద్ఘాటించారు.

విద్యార్థిలోకంలో అశాంతి

విద్యార్థిలోకంలో అశాంతికి కొందరు కొంపె విద్యార్థులూ, రాజకీయ పార్టీలూ కారణమని ఒరిస్సా ముఖ్యమంత్రి అన్నారు.

యువతరం యొక్క ఆశలపట్ల, ఆకాంక్షల పట్ల మరింత సానుభూతితో వ్యవహరించటం అవసరమని శ్రీ బ్రహ్మానందరెడ్డి అన్నారు.

మొత్తం భారతదేశ జనాభాలో వున్న అశాంతిలో విద్యార్థి అశాంతి ఒక భాగం మాత్రమేనని శ్రీ నంబూద్రిపాద్ అన్నారు.

రాజకీయార్థిక రంగాల్లో ప్రధాన ధోరణు లేమిటి?

ఐక్యసంఘటన ప్రభుత్వాలు తమలోని అంతర్గత వైరుధ్యాల మూలంగా కూలిపోవడంతో, ఏక పార్టీ ప్రభుత్వాలే మేలన్న అభిప్రాయం ప్రజల్లో బలపడుతోంది. ఆర్థికాభివృద్ధి పథంలో గణనీయమైన అభివృద్ధి జరిగింది. దాని ప్రభావం, (అనావృష్టి వరదల మూలంగా దేశంలో కొన్ని ప్రాంతాలు దెబ్బతిన్నా, దేశంలో వ్యక్తమవుతోందని ఆంధ్ర ముఖ్యమంత్రి అభిప్రాయపడ్డారు.

కాంగ్రెసేతర ప్రభుత్వాల పై పేల్యం ప్రజాస్వామ్యానికి ప్రమాదంగా పరిణమించిందనీ, రాజకీయ శక్తులయొక్క అవిచ్ఛిన్నమైన విభజన జరగవలసిన అవసరం ఉందుమూలంగా తెలుస్తోందనీ, ప్రణాళిక వల్ల వచ్చిన మార్పులవల్ల కంట్రోళ్ళు నడలింపువల్ల అది గతంలో ప్రణాళికా రచనలలోని లోపాలు బయటపడ్డాయని ఒరిస్సా ముఖ్యమంత్రి అన్నారు.

కాంగ్రెసేతర ప్రభుత్వాలవల్ల కేంద్ర విధానంగాడిదగ్గ తరగాడయారైంది. అయితే, కాంగ్రెస్ నేడున్నంత ఐకమత్యంగా, అనైక్యంగా మరెన్నడూలేదు. ఆర్థిక విధానాలను పూర్తిగా మార్చుకోవాలి. లేకపోతే సంక్షోభాన్ని ఎదుర్కొనవలసే దానికి గత్యంతరమని శ్రీ నంబూద్రిపాద్ అన్నారు.

కమ్యూనిస్టుపార్టీపై శ్రీ గోపాలన్ అక్కసు

కేరళ రవాణా కార్మిక సమస్యపై

తిరువనంతపురం, జనవరి 5

ఒక మూల ప్రభుత్వంలో ఒక భాగంగా వుంటూ, ఐ. ఎన్. టి. యు. సి. తో పాటు కేరళ రవాణాకార్మికుల సమ్మెకు నాయకత్వం వహించిన భారత కమ్యూనిస్టుపార్టీ కేరళ రాష్ట్ర శాఖను కేరళ మార్క్సిస్టుపార్టీ కార్యదర్శి శ్రీ ఎ. కె. గోపాలన్ నిన్న తీవ్రంగా విమర్శించారు.

ఇదివరకు ఏ ప్రభుత్వమూ తీర్పునంతగా కార్మికుల కోర్కెలను ప్రస్తుత ప్రభుత్వం తీర్చింది. మధ్యవర్తి సంఘాల ముందున్న కోర్కెలు మాత్రమే అట్టే వున్నాయనీ శ్రీ గోపాలన్ చెప్పుకున్నారు.

విధానాలకు సంబంధించిన ఒక్కో మూడు కోర్కెలను మినహాయించి రవాణా కార్మికుల కోర్కెలన్నింటినీ తీర్చటానికి ఇ. ఎం. ఎస్ సంసిద్ధంగా ఉందని శ్రీ గోపాలన్ అన్నారు.

38 వేల స్కూటర్ టైర్ల దిగుమతికి ప్రభుత్వ నిర్ణయం

న్యూఢిల్లీ, జనవరి 5

38,500 స్కూటర్ టైర్లను దిగుమతి చేసుకోవాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది.

మూడు చక్రాల స్కూటర్‌లకు సంబంధించి 7 వేల టైర్లను తక్షణమే దిగుమతి చేసుకోవాలని నిర్ణయించారు.

21 500 మోటారుసైకిల్ టైర్ల దిగుమతిని అనుమతించడానికి ప్రభుత్వం నిర్ణయించింది.

దేశంలో టైర్ల ఉత్పత్తిని, టైర్ల అవసరాన్ని అంచనావేసిన అనంతరం పై నిర్ణయాలను గైకొన్నారు.

6 వేల ట్రాక్టర్ల టైర్లను దిగుమతి చేసుకొనే కార్యక్రమం సాగుతున్నది.

మార్కెటులో టైర్లకున్న వత్తిడిని తగ్గించే నిమిత్తం ఈనిర్ణయం తీసుకున్నారు

ట్రాక్టర్ల టైర్ల దిగుమతి నిమిత్తం అవసరమైన విదేశీ మారకద్రవ్యాన్ని ఆర్థిక మంత్రిత్వశాఖ మంజూరు చేస్తుంది.

రాష్ట్ర వ్యవసాయాధార పరిశ్రమల కార్పొరేషన్ తరపున దిగుమతి వైవిధ్యం సేకరణపై ప్రభుత్వ వాణిజ్య సంస్థకు అధికారం ఇచ్చారు.

పంచదార ఉత్పత్తి పెరుగుదల

న్యూఢిల్లీ, జనవరి 5

విడుదలకంటే యీ ఏడాది దేశంలో 7½ లక్షల టన్నుల పంచదార అదనంగా ఉత్పత్తి కాగలదని అధికార అంచనాలను బట్టి తెలుస్తోంది.

పంచదారపై కంట్రోలును పాక్షికంగా రద్దు చేయటంవల్ల ఉత్పత్తి పెరిగిందని అధికార్లు అన్నారు.

చెరకు పండించే వారలను ఇతర పంటలను మళ్ళించడంవల్ల, అనావృష్టి పరిస్థితుల వల్ల, 1965 66 లో 35 లక్షల టన్నులు పంచదార ఉత్పత్తి కాగా 1966-67 లో 21½ లక్షల టన్నుల పంచదార ఉత్పత్తి అయింది.

67-68 పంచదారపై పాక్షికంగా కంట్రోలు రద్దుచెయ్యటంలోపాటు, చెరకు కనీస ధర క్వింటాలుకు రు. 5.68 నుంచి రు. 7.37 కి పెంచారు.

వాటి ఫలితంగా నిరుడు పంచదార ఉత్పత్తి 21½ లక్షల టన్నులు అయింది.

1968-69 లో పంచదారపై పాక్షిక కంట్రోలు కొనసాగిస్తూనే, బహిరంగ మార్కెట్ (బ్లాక్ మార్కెట్)లో ఫ్యాక్టరీ యజమానులు అమ్మకునే ఉత్పత్తి శాతాన్ని 40 నుంచి 30 కి ప్రభుత్వం తగ్గించింది.

భారతీయ వైద్య శాస్త్రంలో పరిశోధనకు స్వతంత్ర సంస్థ

కేంద్ర ప్రభుత్వ నిర్ణయం

న్యూఢిల్లీ, జనవరి 5

భారతీయ వైద్య శాస్త్రంలో పరిశోధన జరిపే నిమిత్తం స్వతంత్ర ప్రతిపత్తిగల సంస్థను ఏర్పాటు చేయాలని కేంద్ర ఆరోగ్య, కుటుంబ నియంత్రణ మంత్రిత్వశాఖ నిర్ణయం చేసింది.

ప్రస్తుతం ఆయుర్వేదిక్ పరిశోధనా సంస్థ యూనాని వైద్యకమిటీ సలహాలిచ్చే సంస్థలుగానే పనిచేస్తున్నాయి.

ఏర్పాటు చేయనున్న స్వతంత్ర ప్రతిపత్తిగల సంస్థ ప్రస్తుతం అఖిల సంకర కమిటీలను తొలగించి రిజిష్టర్డు సొసైటీగా పని చేస్తుంది.

ఈ స్వతంత్ర ప్రతిపత్తిగల సంస్థ నిబంధనలు తదితర వివరాలు తయారు చేయబడతాయి.

అమోనియా ద్రవం తయారీకి భారత, ఇరాన్‌ల సహకారం

'షా' సూచన

న్యూఢిల్లీ, జనవరి 4

అమోనియా ద్రవం వినియోగంతో సహా పలురంగాలలో భారత - ఇరాన్ ఆర్థిక సహకారానికి సంబంధించిన అంశాలను నే డిక్కడ భారత వాణిజ్యమంత్రి శ్రీ దినేష్ సింగ్, ఇరాన్‌రాజు షా చర్చించారు.

తమ దేశంలో వాయువు వనరులు ఎక్కువగా ఉన్నాయనీ, దానిని తగులబెట్టే బదులు అమోనియాద్రవంగా మార్చి భారత్ లాంటి దేశాలు వినియోగించుకునేటట్లు చేయాలని ఇరాన్ ప్రభుత్వం వాంఛిస్తున్నదని షా తెలుపారు.

భారత దేశంలో ఎరువుల ఉత్పత్తి కార్యక్రమాల విస్తరణకు అమోనియాద్రవం ప్రాతిపదిక అవుతుందని ఈ విషయంలో ఇరాన్ చేసిన వాగ్దానాన్ని భారతదేశం తప్పనిసరిగా వినియోగించుకుం టుందని శ్రీ దినేష్ సింగ్ అన్నారు.

అమోనియా ద్రవం ఉత్పత్తిలో భారత - ఇరాన్‌ల సహకారం పెరగడం ద్వారా భారత దేశం ఎరువుల ఉత్పత్తికి దానిని వినియోగించుకోగలుగుతుందని ఆయన చెప్పారు.

యంత్ర పరికరాలను ప్రత్యేకించి వివిధ పరిశ్రమలకు పనికివచ్చే సరకుల ఉత్పత్తిని అధికం చేసే శక్తి భారత్‌కు ఉన్నదనీ, ఇరాన్ యంత్ర నిర్మాణం, రోడ్డు నిర్మాణం, విద్యుద్దీకరణ, రైల్వేల విస్తరణలో భారత్ కొద్దిగానైనా రైల్వే వాగన్లను కూడా సరఫరా చేయగలదని ఆయన అన్నారు.

ఉభయ దేశాల మధ్య పరస్పరంగా సహకారం నెరవుకోడానికి ఎక్కువ అవకాశాలున్నాయని ఇరాన్‌రాజు షా విశ్వసిస్తున్నారు.

కాస్పియన్ సముద్రం, సోవియట్ జలమార్గాల ద్వారా యూరపుకు ఎగుమతులు చేయడానికి ఇరాన్ అభివృద్ధిచేసిన సముద్ర మార్గాన్ని భారతదేశంలాంటి దేశాలు వినియోగించుకోవచ్చునని ఇరాన్ రాజు షా సూచించాడు.

'షా'కు హిందీలో కురాన్ గ్రంథాలు

కే. శే. మౌలానా అహ్మద్ సయ్యద్‌చే హిందీలోకి అనువదింపబడిన కురాన్ గ్రంథాన్ని ఉర్దూలోని కురాన్ గ్రంథాలను ఇరాన్ రాజు షాకు నేడు బహూకరించారు.

మాజీ పార్లమెంటు సభ్యులు శ్రీ పి. యం జాఫీర్ ఈ గ్రంథాలను ఆయనకు బహూకరించారు.

శ్రీ కామత్ కలలు

బీహార్‌లో తమ పార్టీ అధికారంలోకి వస్తుందట

బొంబాయి, జనవరి 4

మధ్యంతర ఎన్నికల అనంతరం బీహార్‌లో ఏ. ఎస్. పి. ఎస్. ఎస్. పి. లోక్‌తాంత్రిక్‌దళ్ పార్టీలతో కలిసి సోషలిస్టు ప్రభుత్వం ఏర్పడుతుందని పి. ఎస్. పి. నాయకులు హెచ్. వి. కామత్ నేడు యిక్కడ పర్యాటు చేసిన బహిరంగసభలో ప్రసంగించారు.

ఎన్నికలనిధికిగాను మహారాష్ట్ర యూనిట్ రు. 10,000 చెక్కును అయనకు సమర్పించింది. బొంబాయిలోని కేరళ సోషలిస్టు యూత్‌లీగ్ రు. 500 సమర్పించింది.

తమ పార్టీ వచ్చిన బెంగాల్‌లో 8 సీట్లు, బీహార్‌లో 32 సీట్లు, యు. పి. లో 16 సీట్లు, పంజాబులో ఒక సీటును, గెలుచుకోగలదని ఆయన తెలిపారు.

రిపబ్లిక్ దినోత్సవం సన్నాహాలు

న్యూఢిల్లీ, జనవరి 4

ఈ యేడాది రాజధానిలో రిపబ్లిక్ దినోత్సవాలు జరపడానికి సన్నాహాలు చురుకుగా సాగుతున్నాయి.

రిపబ్లిక్ దినోత్సవ విన్యాసంలో 10 వేల మందికి పైగా స్త్రీ, పురుషులు బాలురు పాల్గొంటారు.

సైనిక, నావికా, వైమానిక దళాలు యిప్పటికే ఢిల్లీ చేరుకున్నాయి. ఎన్. సి. సి. దళాలుకూడ ఢిల్లీకి రావడం ప్రారంభమైంది.

జానపద నృత్యకారులు, సంగీత విద్యాసంస్థలుకూడ ఈ దినోత్సవాలలో పాల్గొంటారు.

రక్షణ సంస్థలలోని ఉద్యోగులు కూడ పాల్గొంటారు.

గుంటూరులో నక్సలైట్ వ్యతిరేక నినాదాలు

గుంటూరు, జనవరి 4

ఇక్కడి కొన్ని గోడలపై నక్సలైట్ వ్యతిరేక నినాదాలు వెలువడ్డాయి.

కానూ సన్యాల్‌ను ఉరితీయండి. ఇండో సీనియా మార్గమే మన మార్గం. మావో. ఆయూబ్. ఝుట్టో. చౌ ఎన్ లై. సబ్‌కో హటావో, వైరాస్యాభక్తులను ఉరితీయండి. తుపాకికి తుపాకి సమాధానమిస్తుంది. మొదలైనవి ఈ నినాదాలు.

సోవియట్ మత్స్య నిపుణులు కరాచీ ఆగమనం

కరాచీ, జనవరి 4

పాకిస్తాన్ తీరంలో లోతు నీటిలో చేపల వేటకుగల అవకాశాల గురించి పరిశీలన జరపటానికి 150 మంది సోవియట్ నిపుణులు నేడు కరాచీ వచ్చారు. ఇదివరకే 8 మందిగల ఒక బృందం కరాచీ వచ్చింది.

లోతునీటిలో చేపలవేట, చేపలను నిల్వ చేయటం, చేపల ఎగుమతి విషయాలలో పాకిస్తాన్ వారికి సోవియట్ నిపుణులు శిక్షణ యిస్తారు.

పనిభారం హెచ్చింపు

(1 వ పేజీ తరువాయి)

లను, కాంట్రాక్టు పద్ధతులను యజమానులు అవలంబిస్తున్నందువల్ల పర్మనెంటు కార్మికుల సంఖ్య తగ్గిపోయింది.

అతి తక్కువ వేతనాలు

ఏ పరిశ్రమలో లేనంత అతితక్కువ వేతనాలు ఈ పరిశ్రమల్లో యివ్వటం జరుగుతున్నది. ప్రతీ కార్మికునిపై దాదాపు ఐదుగురు కుటుంబ సభ్యులు ఆధారపడివుంటారు. కాబట్టి వారందరికీ ఆ పరిశ్రమలో ఉద్యోగం యివ్వవలసి వుంటుంది. వేతనాలు హెచ్చించిన పక్షంలో వారి కుటుంబసభ్యులు ఉద్యోగం నుంచి తీసివేయబడతారని ఆ కార్మికులు తక్కువ వేతనాలు ముట్టుకుంటున్నారనే విషయాన్ని ఎక్కువగా పట్టించుకోవడంలేదు.

గత రెండు దశాబ్దాలుగా పరిశ్రమల్లో పని చేసే కార్మికుల సమస్యపై ట్రేడ్‌యూనియన్లు పనిచేస్తున్నాయి. ప్రస్తుతం బెంగాల్, అస్సాం ప్రాంతాల్లో 13 ట్రేడ్‌యూనియన్లు, మద్రాసు ప్రాంతంలో 80యూనియన్లు, అడుమైసూరులో, 26 కేరళలో పనిచేస్తున్నాయి.

ఈ పరిశ్రమల్లో పనిచేసే కార్మికులు క్రియాశీల కార్యకర్తలుగా పనిచేయడంలేదు. అందువల్ల బయటి నాయకత్వమే చొరవతో పనిచేయవలసి వస్తున్నది. తమ కార్మికుల యూనియన్లకు బయటి నాయకత్వం అవసరం లేదని యజమానులు వాదిస్తున్నారు.

1962 వరకు ఈ పరిశ్రమపై రు. 375.17 కోట్లు పెట్టుబడిఖర్చు అయిందని టీ బోర్డు లెక్కలు తెలుపుతున్నాయి. 8.2 లక్షలమంది యీ పరిశ్రమలో పనిచేస్తున్నారు. ఇందులో 50 శాతం స్త్రీలే.

1967 లో 3825 లక్షల కిలోల టీఉత్పత్తి జరుగటంతో ప్రపంచంలో మన దేశం ప్రథమస్థానాన్ని సాధించింది. 1965 లో సింహళం ఈ స్థానాన్ని ఆక్రమించుకున్నది.

ఇందిరాగాంధి లండన్ పయనం

(1 వ పేజీ తరువాయి)

లండన్ బయలుదేరే ముందు శ్రీమతి గాంధీ విమానాశ్రయంవద్ద పత్రికలవారితో మాట్లాడుతూ ఇరాన్‌తో మంచి సంబంధాలు ఏర్పాటుచేసుకోవాలని భారత ప్రభుత్వం అభిలషించుతున్నదని అన్నారు.

మిహాపూర్‌వద్ద తాజాగా నిర్మింపబడలిచిన ఎరువుల ఫ్యాక్టరీ ఏర్పాటుకు మీరు సుముఖమేనా? అన్న ప్రశ్నకు ఈ విషయమై ఇతరులతోపాటు, ఇరాన్‌తోకూ

భారత - పాక్ విభేదాల పరిష్కారానికి కృషి

— ఇరాన్ రాజు సంసిద్ధత

న్యూఢిల్లీ, జనవరి 4

తమ భేదాభిప్రాయాలు పరిష్కరించుకోడంలో భారత పాకిస్తాన్ దేశాల రెంటికీ ఏ క్షణంలోనైనా సాయం చేయడానికి తాను తయారుగా వున్నానని ఇరాన్‌రాజు నే డిక్కడ చెప్పారు. ఉభయ దేశాలు తమ సమస్యలు పరిష్కరించుకొంటే ఆసియాలో భద్రత ఏర్పడుతుందని అన్నారు.

ఆయన పత్రికా గోష్ఠిలో ప్రసంగిస్తూ యీ విషయం చెప్పారు:

"నేను లేకుండా గూడా యీ రెండు దేశాలు తమ సమస్యలను పరిష్కరించుకోగలవని ఆశిస్తున్నాను" అని అన్నారు. ఆయన ఇంకా యిలా అన్నారు:

భారత-పాకిస్తాన్ దేశాలను సన్నిహితం చెయ్యడంలో నేను ఏకాంతమైన చేయగలిగితే ప్రపంచంలోకెల్లా సంతోషించేవారిలో నేను ప్రథముణ్ణి అవుతాను.

అయితే మొదటిది నన్ను అడగాలి. రెండవది నన్ను అడిగినా ఉభయపక్షాలు వాస్తవంగా తమ సమస్యలు పరిష్కరించుకోవాలని కోరుకొంటున్నాయని తెలిస్తేనే నేను ప్రయత్నించుతాను.

కాశ్మీర్ సమస్యను భారత - పాకిస్తాన్ దేశాలు పరిష్కరించుకోగలవని నేను ఆశిస్తున్నాను. మాకు మిత్రమైన యీ రెండు దేశాలు యితర సమస్యలపైన గూడా శాంతికరంగా పని చేయాలి.

ప్రాంతీయ సహకార అభివృద్ధిపై ప్రశ్నలకు సమాధానం చెబుతూ, భారత దేశం యీ ప్రాంతీయ సహకారాభివృద్ధి సంస్థలో చేరవచ్చునని అన్నారు.

ఇరాన్, పాకిస్తాన్, టర్కీలున్న యీ ప్రాంతీయ సహకారాభివృద్ధి సంస్థ మా దేశం, మీ దేశం మధ్య, లేదా మీ దేశం, యీ సంస్థలో వున్న ఏదేశం మధ్య, లేదా ఆ విషయానికి సంబంధించి మాతో స్నేహంగా వున్న దేశాలు కొన్నింటి మధ్య స్నేహాన్ని నిరోధించదని అన్నారు.

బెహెరిన్ భవిష్యత్తు

బెహెరిన్ దీవి భవిష్యత్తును గురించి ప్రస్తావిస్తూ ఆయన యిలా అన్నారు:

ఒక్క విషయం మేము అంగీకరించం. అదేమంటే మా దేశం నుండి విడగొట్టబడిన యీ దీవిని యితర ప్రజలకు బ్రిటిష్ ప్రభుత్వం యివ్వగూడదు.

ఆయా ప్రాంతాల ప్రజల అభీష్టానికి వ్యతిరేకంగా వాటిని బలవంతంగా స్వాధీనం చేసుకొనడానికి మేము వ్యతిరేకం. ఇదే మా స్నేహపూర్వక, ప్రాథమిక సూత్రంలో గూడిన విధానం.

భారత-ఇరాన్ దేశాలమధ్య గణనీయమైన సహకారం, భాగస్వామ్యాలకు విస్తృతమైన అవకాశాలున్నాయని అన్నాడు.

పశ్చిమాసియా సంక్షోభంపై ప్రసంగిస్తూ 1967 నవంబర్ 22 న ఐ. రా. స. భద్రతా సంఘం చేసిన తీర్మానానుసారంగా పరిష్కార మార్గాన్ని అగ్రరాజ్యాలు కనుగొనాలని అన్నారు.

ఎస్టేటులను, యితర ఆవకాశాలను వదలుకొన్నందుకు భారతీయ సంస్థానాధీశులను అభినందించారు.

రాజభరణాలు రద్దుచేయాలన్న ప్రభుత్వ ప్రయత్నాన్ని ప్రస్తావిస్తూ, వాడు భరణాలు లేకుండా జీవించేటట్లు చేస్తే వాటిని స్వచ్ఛందంగానే వదలివేయగలరని అన్నారు.

గుజరాత్‌లోని మిఠాపూర్‌లో నిర్మించతలపెట్టిన ఎరువుల ఫ్యాక్టరీకి ఇరాన్ నుండి ఏ వద్దతిలో అమోనియా దిగుమతి చేసుకొంటుందో భారతదేశమే నిశ్చయించుకోవాలని అన్నారు.

సోవియట్ యూనియన్‌తో సహకారం

వివిధ రాజకీయ సాంఘిక వ్యవస్థలుగల దేశాలమధ్య స్నేహసహకారం వుండాలని చెబుతూ, గత కొద్దిసంవత్సరాలుగా సోవియట్ తమ దేశం మధ్య సంబంధాలు బలపడుతున్నాయని అన్నారు.

తుంబా కేంద్రంలో ఆరవ రాకెట్ ప్రయోగం

తిరువనంతపురం, జనవరి 4

మన దేశంలో తయారైన వస్తువులతో కూర్చిన మేనక అనే పేరుగల రాకెట్‌ను తుంబా రాకెట్ కేంద్రం నేడు ప్రయోగించింది.

తుంబా కేంద్రంనుండి ప్రయోగించబడిన రాకెట్లలో యిది ఆరవది.

రానున్న పదిరోజుల్లో మరో రెండు రాకెట్లను ప్రయోగిస్తామని ఈ కేంద్ర అధికారి ఒకరు తెలిపారు.

ప్రయోగం జయప్రదంగా జరిగిందనీ అయితే వివరాలను సేకరించడంలో రాడార్ పని చేయలేదని ఆయన అన్నారు.

సిమెంట్ కంపెనీ డిప్యూటీ మేనేజర్ మృతి

విజయవాడ, జనవరి 4

ఆంధ్ర సిమెంట్ కంపెనీ డిప్యూటీ మేనేజర్, ఉపరాష్ట్రపతి శ్రీ వి. వి. గిరి అల్లుడు అయిన శ్రీ సూర్యారావు నిన్న మద్రాసులో గుండెపోటు వచ్చి మరణించారు.

సూర్యారావు వయస్సు 43 సంవత్సరాలు. సూర్యారావుకు ఇద్దరు కుమారులు. ఒక కుమార్తె వున్నారు.

చిన్న పత్రికలపై పోస్టల్ చార్జీల తగ్గింపుకై వినతి

సమాచార మంత్రుల సమావేశంలో

హైదరాబాద్, జనవరి 2

చిన్నవార్తా పత్రికలు చెల్లించవలసిన పోస్టల్ ఛార్జీలను 6 పైసలనుండి 2 పైసలకు తగ్గించాలని మైసూరు సమాచారశాఖామంత్రి శ్రీ రాజశేఖర మూర్తి చేసిన సూచన దక్షిణమండల సమాచార శాఖా మంత్రుల సమావేశం అంగీకరించింది.

ఈ విషయమై సానుభూతితో పరిశీలన జరుపవలసిందిగా ఆర్థిక శాఖ మంత్రిని సమావేశం కోరింది.

మార్చి 9 నపుదుచ్చేరి మధ్యంతర ఎన్నికలు

న్యూఢిల్లీ, జనవరి 4

కేంద్ర పాలిత ప్రాంతమైన పుదుచ్చేరిలో మధ్యంతర ఎన్నికలు మార్చి 9 వ తేదీన జరుగుతాయి. ఈ విషయాన్ని అధికారపూర్వకంగా ఫిబ్రవరి 3 వ తేదీన ప్రకటించడం జరుగుతుందని ఎన్నికల కమిషన్ ప్రధానాధికారి శ్రీ సేన్ వర్మ యిరోజు తెలియచేశారు.

శ్రీ సేన్‌వర్మ సూచనప్రాయంగా మధ్యంతర ఎన్నికల కార్యక్రమాన్ని తెలియచేశారు. నామినేషన్‌లు దాఖలుచేసే ఆఖరు తేదీ ఫిబ్రవరి 10. నామినేషన్ల పరిశీలన ఫిబ్రవరి 11, నామినేషన్ల ఉపసంహరణ ఫిబ్రవరి 13, ఎన్నికలు మార్చి 9 వ తేదీన జరుగుతాయి.

ఆరోగ్యకరమైన వాతావరణంలో ఎన్నికలు నిర్వహించేందుకు వివిధ రాజకీయ పార్టీల నాయకులతోను, రిటర్నింగ్ ఆఫీసర్లతోను ఫిబ్రవరిలో సంభాషణలు జరుపుతానని శ్రీ సేన్‌వర్మ తెలియచేశారు.

హిందీ వార్తా ప్రసారాలు

మద్రాసు సూచనకు కేంద్రమంత్రి ఆమోదం

హైదరాబాద్, జనవరి 4

హిందీ వార్తా ప్రసార కార్యక్రమ విధానంపై మద్రాసు ప్రభుత్వం సూచించిన రాజీ పథకాన్ని సూత్రప్రాయంగా కేంద్ర సమాచార శాఖా మంత్రి శ్రీ కె. కె. షా అంగీకరించారు. ఈ విషయాన్ని నేడు మద్రాసు సమాచార శాఖా మంత్రి శ్రీమతి సత్యవాణి ముత్తు తెలియచేశారు.

మద్రాసు సూచించిన రాజీపథకంప్రకారం ఉదయం 8 గంటలప్పుడు ప్రసారం చేసే హిందీవార్తలను, మద్రాసు 'ఏ' లో కాక మద్రాసు 'బి' ద్వారా ప్రసారం చేస్తారు. మద్రాసు 'ఏ' స్టేషన్‌ను స్థానిక, తమిళ కార్యక్రమంకొరకుమాత్రమే వినియోగిస్తారు. విద్యార్థులు ఈ మార్పును అంగీకరించగలరనే ఆశాభావాన్ని వక్తకావిలేకరులతో ప్రసంగిస్తూ శ్రీమతి ముత్తు వెలిబుచ్చారు.

కేంద్ర ప్రభుత్వ ద్వంద్వ విధానాలు

శ్రీ నంబూద్రిపాద్ విమర్శ

హైదరాబాద్, జనవరి 4

కేంద్ర ప్రభుత్వం, కాంగ్రెసు, కాంగ్రెసేతర ప్రభుత్వాలపట్ల ద్వంద్వ విధానాలను అమలు పరుస్తున్నదని కేరళ ముఖ్యమంత్రి శ్రీ నంబూద్రిపాద్ విమర్శించారు.

హైదరాబాద్ సిటీ మార్క్సిస్టు పార్టీ అధ్యర్యాన జరిగిన బహిరంగ సభలో ప్రసంగిస్తూ కాంగ్రెసేతర ప్రభుత్వాలను అప్రతిష్ట పాలు చేసేందుకు కేంద్రం అనేక రకాల ఎత్తుగడలను అవలంబిస్తున్నదని అన్నారు. కాంగ్రెసేతర ప్రభుత్వాలు పూర్తి కాలం పదవిలో వుండరూడదనే కేంద్రం ఈవిధంగా చేస్తున్నదని అన్నారు.

దియ్యాన్ని సరఫరా చేయటాన్ని రాజకీయ సమస్యగా తీసుకుని, కేరళ ప్రభుత్వాన్ని అపఖ్యాతిపాలు చేసేందుకు కేంద్రం ప్రయత్నిస్తున్నదని శ్రీ నంబూద్రిపాద్ అన్నారు. రాష్ట్రాంగం భూస్వాములు, పారిశ్రామికవేత్తల హక్కులను మాత్రమే రక్షిస్తున్నదని అన్నారు.

రుమేనియాకు 2 వేల భారతీయుల్ కార్మికులు

న్యూఢిల్లీ, జనవరి 4

భారత-రుమేనియా వ్యాపార ఒప్పందం క్రింద రుమేనియా 2000 ఫిట్టర్ కార్మికులు కోసంగోలు చేయనున్నది.

ఈ ఒప్పందం యిటీవలనే కుదిరింది.

నాగార్జునసాగర్ బ్రహ్మాండమైన కట్టడం

అమెరికా రాయబారి వర్ణన

హైదరాబాద్, జనవరి 4

నాగార్జునసాగర్ డామ్ బ్రహ్మాండమైన కట్టడమనీ భారతదేశంలోని అమెరికా రాయబారి చెస్టర్‌బౌల్సు వర్ణించారు.

ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డితో కలసి చెస్టర్ బౌల్సు ఈ రోజు విమానం ద్వారా నాగార్జునసాగర్ ప్రాజెక్టు ప్రాంతాన్ని పరిశీలించారు. నాగార్జునసాగర్‌ను పరిశీలించి ఇక్కడకు తిరిగి వచ్చిన బౌల్సు, అటువంటి బ్రహ్మాండమైన కట్టడానికి వాస్తవ రూపమిస్తున్న ఇంజనీర్లను, కార్మికులను అభినందించారు. ప్రపంచంలోని 4 పెద్ద డాములలో నాగార్జునసాగర్ ఒకటని బౌల్సు అన్నారు.

జనసంఘంతో విలీన సమస్యలేదు

స్వతంత్రపార్టీ కార్యదర్శి ప్రకటన

బొంబాయి, జనవరి 4

జనసంఘంతో స్వతంత్రపార్టీ విలీనం అయ్యే సమస్యేలేదని స్వతంత్రపార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ యస్. దండేకర్ పేర్కొన్నారు.

ఇటీవల స్వతంత్ర, జనసంఘ్‌పార్టీల నాయకులమధ్య జరిగిన సంభాషణలపై వత్తికలో వచ్చిన వార్తలవలన ప్రజలలో దురభిప్రాయం ఏర్పడే అవకాశం వున్నదని నేడు విడుదలచేసిన ప్రకటనలో పేర్కొన్నారు. మధ్యంతర ఎన్నికల నిర్ణయాన్ని విషయమై ప్రధానంగా ఈ చర్చలు జరిగాయని ఆయన తన ప్రకటనలో పేర్కొన్నారు.

అలీన దేశాల శిఖరాగ్రసభకు ప్రయత్నాలు

కైరో, జనవరి 4

అలీనదేశాల తృతీయ శిఖరాగ్రసభ జరిపేందుకు సన్నాహ సమావేశం ఏర్పాటు చేయడానికి కొత్తగా ప్రయత్నాలు జరుగుతున్నాయని యిక్కడి దౌత్యవర్గాల ద్వారా తెలుస్తున్నది.

నాజర్ నుండి సందేశం తీసుకొని అధ్యక్షుడు టిటోకు యివ్వడానికి ఐక్య రిపబ్లిక్ విదేశాంగ మంత్రి రియాద్ వచ్చే వారం బెల్‌గ్రేడ్ పోనున్నారు.

విజయవాడలో మరో రోడ్డు ప్రమాదం

ట్రాక్టర్ క్లీనర్ మృతి

విజయవాడ, జనవరి 4

విజయవాడ-ఏలూరు రోడ్డుమీద నిల్చివున్న ట్రాక్టర్‌తో లారీ ఢీకొన్నందువలన ట్రాక్టర్ క్రింద వున్న క్లీనర్ అక్కడికక్కడే మరణించాడు. ఈ సంఘటన గుంటలు ఎల్లిక్ వర్క్‌షాపు ముందు ఈ రోజు తెల్లవారు జామున జరిగింది.

మరణించిన ట్రాక్టర్ క్లీనర్ పేరు కొల్లిసర బలరామ్. పబ్లిక్ వర్క్స్‌కు చెందిన ఈ ట్రాక్టర్, డ్రైవర్ వర్క్‌షాపుకు ఎదురుగా ఏలూరు రోడ్డు మీద నిలచుని వుండగా ఈ ప్రమాదం జరిగింది.

లారీ డ్రైవర్‌ను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.

కొత్త సంవత్సరం ప్రారంభమైనాక నాలుగు రోజులలో ఇప్పటికి మూడు రోడ్డు ప్రమాదాలు సంభవించి ముగ్గురు వ్యక్తులు మరణించారు.

రు. 1¼ కోటికి పైగా నార్వే రుణం

చేపలుపట్టే పడవల సామాగ్రి దిగుమతికి

కొచ్చిన్, జనవరి 4

చేపలుపట్టే పడవలు. వాటిని శుభ్రపరచే పరికరాలకు సామాగ్రిని దిగుమతి చేసుకోవడానికి నార్వే 1,57,50,000 రూపాయలు రుణం యివ్వనున్నది.

ఈ విషయాన్ని సముద్ర వస్తువుల ఎగుమతి, అభివృద్ధి మండలి నేడిక్కడ ప్రకటించింది.

ఈ పడవలను సాంకేతికి, ప్రభుత్వ, ప్రయివేటు రంగాలకు యివ్వాలని భారత ప్రభుత్వం యీ మండలికి తెలియచేసింది.

బాణాసంచా ప్రేలుడు ప్రమాదం

మృతుల సంఖ్య 20 కి పెరుగుదల

శివకాశి, జనవరి 4

బాణాసంచా ప్రేలుడు ప్రమాదంలో మరణించినవారి సంఖ్య నేడు 20 కి పెరిగింది.

గాయపడినవారికి రక్తం ఎక్కించామనీ, సెలైన్ కూడా ఎక్కించడం జరిగిందనీ నాడు చెప్పారు. మరో ఎనమండుగురు వ్యక్తుల పరిస్థితి ఆందోళనకరంగా వుందనీ, శ్రీల పరిస్థితి మాత్రం మెరుగవుతోందనీ డాక్టర్లు తెలిపారు.

భారత్-సోవియట్ మైత్రి అభేద్యం

సోవియట్‌లో రాయబారిగా నియమితులైన శ్రీ ధార్ ప్రశంస

న్యూఢిల్లీ, జనవరి 3

"భారత - సోవియట్ మైత్రి కేవలం నినాదంమాత్రమే కాదు. జవహర్‌లాల్‌నుండి మనకు వారసత్వంగా వచ్చిన ఆస్తి"అని సోవియట్ యూనియన్‌లో రాయబారిగా నియమింపబడ్డ శ్రీ డి. పి. ధార్ నేడు ఇక్కడ అన్నారు.

ఇస్క్రస్ ఉతియ సమితి శ్రీ ధార్‌ను సన్మానించింది.

గత సంవత్సరం సోవియట్‌లో తాను వర్యటించిన అనుభవాలను జ్ఞప్తి చేస్తూ శ్రీ ధార్ అక్కడి ప్రజ్ఞతో అవగాహన లేకపోయినా, సోవియట్ ప్రజల సామాజిక వ్యవస్థతో సువరిచయం కల్గిందనీ, జవహర్‌లాల్‌నెహ్రూ ఆ సమాజం స్థితిగతులను మనకు తొలిసారిగా తెలిపారని ఆయన అన్నారు.

శ్రీ ధార్‌ను ప్రశంసిస్తూ ఉపన్యసించిన వక్తల్లో సోవియట్ రాయబార కార్యాలయం కాన్సులర్ కూడా వున్నారు.

బాలా దేశాలు వలస పరిపాలనలో వున్న కాలంలో భారత్‌కు సోవియట్ నుండి బేషరతుగా లభించిన సాయాన్ని శ్రీ ధార్ కొనియాడారు.

ఈ సందర్భంగా జరిగిన సభకు రాజ్యసభ డిప్యూటీ చైర్మన్ శ్రీమతి వైలెట్ అల్వా అధ్యక్షత వహించారు. శ్రీ ధార్ యిచ్చిన విందుకు హాజరయిన వారిలో సోవియట్ దేశాల స్నేహ సంబంధాలలో కొత్త దనాన్ని ప్రవేశపెట్టడమేకాక, భారత్ ఉద్దేశాలను సోవియట్ ప్రజలకు తెలియజేస్తూ సోవియట్ సౌభ్రాతృత్వాన్ని భారత్‌కు తెలియజేయాలని శ్రీమతి వైలెట్ అల్వా ఆశాభావాన్ని వ్యక్తం చేశారు.

కేవలం రాయబారిగానే కాకుండా భారత, సోవియట్ ప్రజల మధ్య సన్నిహిత సంబంధాలను బలపర్చాలని మాజీరక్షణశాఖ మంత్రి శ్రీ వి. కె. కృష్ణమీనన్ అన్నారు.

సోవియట్‌లో భారత రాయబారులలో భారతీయ ప్రముఖులు డాక్టరు శ్రీ రాధాకృష్ణన్, శ్రీ కె. పి. ఎస్. మీనన్‌లు మహోన్నత పాత్రను వివరిస్తూ ఉభయ దేశాల మధ్య స్నేహ సంబంధాలను ఇంకా అభివృద్ధి చేసేందుకు శ్రీధార్ ప్రయత్నిస్తారని తెలిపారు సోవియట్ రాయబార కార్యాలయాధికారి అన్నారు.

భారతీయ విత్తనాల ఎగుమతి అవకాశాలు

ఆహార శాఖ స్టేట్ మంత్రి వివరణ

న్యూఢిల్లీ, జనవరి 4

అధికోత్పత్తి నిచ్చే భారతీయ విత్తనాలకు పశ్చిమాసియా, ఆగ్నేయాసియా, ఆఫ్రికా దేశాలలో మార్కెట్ వున్నదని ఆహార శాఖ స్టేట్ మంత్రి శ్రీ ఎ.పి. షింజే అన్నారు.

విత్తనాల ఉత్పత్తిదారుల సమావేశాన్ని ప్రారంభిస్తూ భారతదేశం గణనీయమైన పరిమాణంలో మలేషియా, సింహళం, దెన్మార్కు గాలాలకు విత్తనాలను ఎగుమతి చేసిందని శ్రీ షింజే అన్నారు. యూరప్‌లోని దేశాలకు కూడా పూల, గడ్డి విత్తనాలను ఎగుమతి చేసేందుకు అవకాశంవున్నదని అన్నారు.

విత్తనాల ఉత్పత్తులకు భవిష్యత్తులో మంచి అవకాశాలు వుంటాయి. ఆహార ధాన్యాలకు సంబంధించి అధికోత్పత్తినిచ్చే మేలురకం విత్తనాలను ఉత్పత్తి చేస్తున్నప్పటికీ, కూరగాయలకు సంబంధించి అధికోత్పత్తి నిచ్చే విత్తనాలను ఉత్పత్తి చేయలేకపోతున్నాం. ఈ లోటును పూర్తిచేసేందుకు విత్తనాల ఉత్పత్తిదారులు ముందుకు రావాలని శ్రీ షింజే అన్నారు.

సెనెట్ విప్‌గా ఎడ్వర్డ్ కెనెడీ

వాషింగ్టన్, జనవరి 3

సెనెటర్ ఎడ్వర్డ్ యం. కెనెడీ సెనెట్ విప్‌గా నేడు ఎన్నికయ్యారు. ఆయనతో పోటీ చేసిన సెనెటర్ రస్సెల్ బిలాంగ్‌కు 26 ఓటులు కెన్నెడీకి 31 ఓటులు వచ్చాయి.

ఇరాన్‌లో భూకంపంలో 50 మంది మృతి

టెహరాన్, జనవరి 4

ఇరాన్ ఈశాన్య భాగంలోని కోరాస్సక్ రాష్ట్రంలో భూకంపం మూలాన 50 మంది చనిపోయారు, 300 మంది గాయపడ్డారు.

800 యిళ్లు నాశనం అయినాయి. 30 వేల మంది నిరాశ్రయులయ్యారు. మృతుల సంఖ్య ఎంతో అధికమవుతుందని తెలియచేయబడుతోంది.

నేడు ఇస్ఫాహాన్ కర్మాగారాలు, బోజ్నూర్డ్, సబ్జేవార్, నిషాపూర్‌లో గ్రామాలలో తిరిగి భూమి కంపించింది.

నహోయు కార్యక్రమాలు కొనసాగుతున్నాయి

కాంగ్రెస్ పరాజయం తథ్యం

ఎన్నికల సభలో శ్రీ మఘులిమాయే ప్రసంగం

అల్లాహాబాద్ జనవరి 3

గత జనరల్ ఎన్నికల్లో పొందిన పరాజయంకన్నా అతి ఘోరంగా కాంగ్రెస్ రానున్న మధ్యంతర ఎన్నికల్లో ఓడిపోతుందని ఇక్కడికి 40 కిలోమీటర్ల దూరం వున్న హరిహర్‌గంజ్‌లో ఏర్పాటు చేసిన ఎన్నికల సభలో ఎస్. ఎస్. పి నాయకులు శ్రీ మఘులిమాయే అన్నారు.

కాంగ్రెసేతర ప్రభుత్వాలున్న రాష్ట్రాలలో గవర్నర్లు కేవలం కాంగ్రెస్ నాయకుల చేతి పనిముట్లుగా వ్యవహరిస్తున్నారని ఆయన విమర్శించారు.

మధ్యంతర ఎన్నికల అనంతరం కాంగ్రెసు ప్రభుత్వం ఏర్పాటు చేయాల్సిందిగా గవర్నర్ ఆహ్వానించిన పక్షంలో ఆ ప్రభుత్వం 15 గంటలకూడా నిలవ జాలదని ఆయన హెచ్చరించారు

కాంగ్రెస్ అసమర్థ వంతమైన పరిపాలనను విమర్శిస్తూ, 1948 లో 85 మంది గల కేంద్ర కార్యదర్శుల సంఖ్య 400 కు పెరిగిందనీ, 1947 లో 600 మంది కేంద్ర ప్రభుత్వ గెజిటెడ్ ఆఫీసర్లుండిగా ప్రస్తుతం వీరిసంఖ్య 50,000 కు పెరిగిందని ఆయన తెలిపారు

భారత, నేపాల్ వాణిజ్యాన్ని విమర్శిస్తూ వ్యాపారస్తులకు లాభం చేకూర్చే నిమిత్తం కాంగ్రెస్ కుట్రలో కుదుర్చుకున్న ఒప్పందమని ఆయన తీవ్రంగా విమర్శించారు.

కార్మికుల బోనస్ హెచ్చింపుకు ఆర్డినెన్స్

కేంద్ర మంత్రివర్గ నిర్ణయం

న్యూఢిల్లీ, జనవరి 4

కార్మికులు ఎక్కువ మొత్తం బోనస్‌ను పొందేందుకు వీలు కల్పించే విధంగా బోనస్ చట్టాన్ని సవరిస్తూ ఆర్డినెన్సు ప్రకటించాలని కేంద్ర మంత్రివర్గం నిర్ణయించింది.

అయితే కేటాయింపబడే నిధుల నుండి చెల్లింపవలసినకనిష్టబోనస్ 4 శాతం, గరిష్టం 20 శాతంగానే ఉంటాయి. అయితే ఆర్డినెన్సు ప్రకారం పరిశ్రమలు తయారు చేసిన లెక్కల ప్రకారం చెల్లింపవలసిన ఆదాయపు పన్నుకు వాస్తవంగా చెల్లించిన ఆదాయపు పన్నుకు వున్న వ్యత్యాసాన్ని కార్మికులకు బోనస్ రూపంలో చెల్లింపవలసి వుంటుంది. పెద్ద పరిశ్రమలలో ఈవ్యత్యాసం చాల ఎక్కువగా వుంటుంది. దావివలన కార్మికులకు అధనంగా బోనస్ లభించుతుంది.

ఆర్డినెన్సును ఒకటి, రెండు రోజులలో ప్రకటిస్తారని భావిస్తున్నారు.

నాగర్‌కోయిల్‌లో ప్రశాంత పరిస్థితి

మద్రాసు, జనవరి 4

నాగర్ కోయిల్‌లో ఈరోజు యథాస్థితి నెలకొన్నట్లు, మధ్యాహ్నం యిక్కడికు వచ్చిన వార్తలు తెలుపుతున్నాయి. ఎన్నికల ప్రచార సందర్భంగా కాంగ్రెస్, డి. యం. కె. కార్యకర్తల మధ్య ఘర్షణ వార్త తెలిసిన వెంటనే పోలీసు ఇన్‌స్పెక్టర్ జనరల్ శ్రీ ఆర్. యం. మాధవన్ ఇక్కడకు చేరుకున్నారు. కేంద్ర గూఢచారి శాఖ డైరెక్టర్ శ్రీ ఎస్. వి. అరూర్ కూడ ఈరోజు ఇక్కడకు చేరుకున్నారు. ఇవ ఎన్నికల సందర్భంగా కన్యాకుమారి జిల్లా పోలీసు సూపరింటెండెంట్‌ను అక్కడినుండి బదిలీ గావి, శెలవుపెట్టి గాని వెళ్ళవలసిందిగా కోరాలని పోలీసు ప్రధాన కార్యాలయ అధికారులు ప్రభుత్వానికి సూచించారు.

పోలీసు సూపరింటెండెంట్ శ్రీ దయాశంకర్ ఈ రోజు శలవుపెట్టి వెళ్ళనట్లు అనధికారయుతంగా తెలుస్తోంది. నిన్నటి ఘర్షణల సందర్భంగా ఇద్దరు కాంగ్రెసు కార్యకర్తలతో సహా కాంగ్రెసు పార్టీకి చెందిన 5 గురిని కస్టడీలోకి తీసుకోవడం జరిగింది.

ఎన్నికల్లో పోటీచేస్తున్న స్వతంత్రపార్టీ అభ్యర్థి శ్రీ మాణ్యూ, కాంగ్రెసు అభ్యర్థి శ్రీ కామరాజ్, ఇంకా ఇతర కాంగ్రెసు నాయకుల ఇండ్లముందు పోలీసు రక్షణ ఏర్పాటు కావలసి కొన్ని స్థానాలలో మొత్తం 1000 మంది పోలీసులు కాపాలా కాస్తున్నారు.

'కొత్తరకం లక్స్'

కె.ఎల్.రావు ప్రారంభోత్సవం

విజయవాడ, జనవరి 4

విజయవాడలో అందరూ ఏళ్లనుండి ఎక్కువ ఉంటున్నారు. పరిశ్రమలు మాత్రంలేవు. విజయవాడకు హెచ్చు పరిశ్రమలు తీసుకు రావాల్సి వున్నదని నేటి ఉదయం హిందూస్థాన్ లీవర్ వారి కొత్తరకం లక్స్ టాయిలెట్ సబ్బులకు ప్రారంభోత్సవంచేస్తూ కేంద్ర సీటి పారుదల విద్యుత్‌శాఖా మంత్రి డాక్టర్ కె. ఎల్. రావు చెప్పారు.

శ్రీ జి. ఎస్. రాజు అధ్యక్షత వహించారు. అంతకుముందు మద్రాసుకు చెందిన శ్రీ ఎం. ఎస్. శ్రీనివాసన్ స్వాగతం పలికారు. అనంతరం పి. హెచ్. విశ్వనాథన్ వందన సమర్పణ గావించారు.

మిఠాపూరు ఎరువుల పథకానికి ఆమోదం

లభించే అవకాశం

న్యూఢిల్లీ, జనవరి 4

మిఠాపూరు ఎరువుల కర్మాగారం ప్రతిపాదనను బహుశః ఆమోదించవచ్చునని యిక్కడి ఆహార సమాచారం తెలుపుతోంది.

ప్రస్తుత ప్రతిపాదన లోగడ శాఖాలు చేసిన ప్రతిపాదనతో మిళితమయిందో లేదో యింకా స్పష్టం కాలేదు

ఇరాన్ ప్రతినిధి వర్గంతో సంప్రదింపులు జరిపిన అనంతరం ఈ కర్మాగారం ప్రతిపాదనను సంబంధించి కేంద్ర వాణిజ్య మంత్రి శ్రీ దినేష్‌సింగ్ మంత్రివర్గసమావేశంలో కొన్ని ముఖ్యమైన సవరణలను ప్రతిపాదించినట్లు తెలుస్తున్నది.

ఇరాన్‌రాజు సూచన

భారత ఎరువుల తయారీకి ఇరాన్‌లోని అమోనియా ద్రవాన్ని వినియోగించుకోవలసిందిగా భారత ప్రభుత్వానికి ఇరాన్‌రాజు షా నేడు సూచించారు.

భారత వాణిజ్యమంత్రి శ్రీ దినేష్‌సింగ్‌తో సంప్రదింపులు జరిపిన సందర్భంలో ఇరాన్ రాజు పై సూచన చేశారు

నల్లబెల్లిలో కాంగ్రెస్ దుండగాలు

పోలీసుల మద్దతుతో

వరంగల్, జనవరి 4

పోలీసు మద్దతుతో వరంగల్ జిల్లా నల్లబెల్లి గ్రామంలో కాంగ్రెస్‌గూండాలు కమ్యూనిస్టు కార్యకర్తలపై సాగిస్తున్న దౌర్జన్యం రోజు రోజుకు మితిమీరిపోతున్నది.

కమ్యూనిస్టు కార్యకర్తలపై కొంగతనం నేరాలుమోపి లోగడ వారు విపరీతమైనారు. ఈ నేరంతో వర్తన్న పేట పోలీసు స్టేషన్‌కు తీసుకు వెళ్ళి దాదాపు జరిగింది

పై విషయాన్ని నల్లబెల్లి కమ్యూనిస్టు పార్టీ ఒక ప్రకటనతో మూడునెలల క్రితమే ఖండించింది.

అప్పటి నుండి ఏదోవిధంగా కమ్యూనిస్టు కార్యకర్తలను సాధించాలనే దృష్టితో ఈ గూండాలు పథకాలు వేస్తున్నారు.

ఇటీవలి చెట్లు నరికారనే నేరం మోపి ఈ నెల ఒకటవ తేదీన శ్రీ ఆరెల్లి సాయిలును వర్తన్న పేట పోలీసు స్టేషన్‌కు తీసుకు వెళ్ళి విపరీతంగా కొట్టారు.

కమ్యూనిస్టు కార్యకర్తలపై వారు కేదారి, అంబారి పైకుంటం ముఠా దుండగాలు రోజురోజుకు పెరిగిపోతున్నాయి. పోలీసులు ఒక పద్ధతి ప్రకారం వ్యవహరించడం లేదు.

ఈ దురాగతాల విధారణ ఉన్నతాధికారుల అజమాయిషీలో జరగాలని కమ్యూనిస్టుపార్టీ డిమాండ్ చేస్తోంది.

పాతవాటికి వర్తించాలని సూచన

(1 వ పేజీ తరువాయి)

స్థాపించబడిన లఘు పరిశ్రమ నెల నెలా జీతంనుండి 3 వందలరూపాయలవరకు విద్యుత్ ఛార్జీలను కట్టుకోవాల్సి వస్తున్నది.

అంటే ఆ పరిశ్రమ పైవచ్చిన అదాయాన్నంతటినీ దాదాపు విద్యుత్‌బోర్డుకు చెల్లించుకోవాలి.

ఈవిషయమై ఆంధ్రప్రదేశ్ లఘు పరిశ్రమలసంఘం ఆందోళన జరుపుతున్నప్పటికీ ప్రయోజనం లేకపోయినది. కొంతమంది లఘు పరిశ్రమల యజమానులు వ్యక్తిగతంగా ఈవిషయమై హైకోర్టులో దావా కూడా వేశారు.

విజయవాడలో 30 యూనిట్ల మూసివేత

ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఈ ఎద్దడివల్ల విజయవాడలో 30 యూనిట్లు మూసివేయబడినాయి. చాల మంది నిస్సహాయులు లోనయ్యారు.

విజయవాడలో మొత్తం పయ్యి వరకు లఘు పరిశ్రమల యూనిట్లు ఉన్నాయి.

ఇండస్ట్రియల్ ఎస్టేటులో నిర్మింపబడాల్సిన 500 యూనిట్లలోను, ప్రస్తుతం 100 మాత్రం నిర్మాణ స్థితిలో ఉన్నాయి. 8 పరిశ్రమలు మాత్రం ప్రస్తుతం పనిచేస్తున్నాయి.

దేశంలో మిగిలిన రాష్ట్రాలలో అన్ని పారిశ్రామికవాడలూ విజయవంతమయినాయి. ఒక్క ఆంధ్రలోనే ఈ పరిస్థితి ఉంది అని విజయవాడ పారిశ్రామికవాడకు చెందిన ప్రఖ్యాత పారిశ్రామికవేత్త ఒకరు తెలియపరిచారు. అనలు ఆటోనగర్ ఉంటుందా అన్న విషయమై ప్రస్తుతం అక్కడ పరిశ్రమలు నిర్మించుకొంటున్న వారికే అనుమానంగా ఉందని ఆయన విచారం వ్యక్తపరిచారు.

ముడి వస్తువుల సరఫరా

కొరత

చిన్న తరహా పరిశ్రమలలో పౌండ్రీలకు అత్యవసరమైన దుక్క ఇనుము వంటి ముడి వస్తువుల సరఫరా ఇన్నాళ్లు చాలా పూరమైన పరిస్థితిలో ఉందని విజయవాడకే చెందిన పెద్ద పౌండ్రీ యజమాని తెలియపరిచారు.

600 నుండి 700 టన్నులు దుక్కఇనుము వినియోగపరిచే పరిశ్రమ యూనిట్‌కు 50 టన్నులు మాత్రమే లభిస్తున్నదని ఏటా కార్లు సరఫరా జరగాల్సి ఉండగా ఒకటో రెండు కార్లకన్నా దుక్క ఇనుము సరఫరా జరగటంలేదనీ ఆయన తెలియపరిచారు. ఇందుకు కారణం, అందుకు సంబంధించిన ప్రభుత్వ యంత్రాంగం నత్రకుంగా వ్యవహరించక పోవటమేనని ఆయన విమర్శించారు.

"ప్రభుత్వం అడనవు సౌకర్యాలు కల్పించే మాట అటుంచి, ఎన్నో ఆడ్డంకులు కల్పిస్తున్నప్పటికీ ప్రస్తుతం లఘుపరిశ్రమలు కష్టాలలో ఈదుతూ ఎలాగో నెట్టుకొస్తున్నాయని" ఒక చిన్నపరిశ్రమ యజమాని వ్యాఖ్యానించారు.

"ఈ పరిస్థితి చూస్తే నాకు దెడుకపుడుతోంది. ఏం చ

రేడియో

మంగళవారం జనవరి 7
శక 1890 ⊙ పుష్య 17

విజయవాడ

357.1 మీ (840 కిలోసై)

ఉదయం: 6-00 వందేమాతరం. ప్రసార విశేషాలు; 6-10 భక్తిరంజని: తూము నరసింహదాస్ కీర్తనలు; 6-40 అం.వా: 6-45 సూక్తి ముక్తావళి; 6-50 పొలం పనులు; 7-00 తె. వా; 7-15 కె. కన్నన్ - వేణువు; 7-45 సంగీత శిక్షణ - జూనియర్లకు; 8-00 హిం. వా: 8-15 అం.వా: 8-30 జి డాసరి రమణ; 9-00 ప్రసార సమాప్తి.

మధ్యాహ్నం: 12-30 కార్మికుల కార్యక్రమం; 1-00 వనితావాణి - స్త్రీల కార్యక్రమం; 1-30 అం. వా: 1-40 వనిడి వంటలు; 1-50 తె. వా: 2-00 వాతావరణ సూచన - ప్రసార సమాప్తి.

సాయంత్రం: 5-30 కె. కన్నన్ - వేణువు; 5-55 స్థానిక ప్రకటనలు; 6-00 అం. వా: 6-05 ప్రాం. వా: 6-15 పురాణ కాలక్షేపం - భారతము నుండి; 6-30 చిత్ర తరంగిణి; 7-00 తె.వా; 7-15 వంటనీయలు; 7-45 రేడియో వార్తా వాహిని; 8-00 అది భట్ల నారాయణదాసు గారి వ్యక్తిత్వము - ప్రసంగము; 8-15 ఢిల్లీనుండి రిలే; 8-25 విరాసు సంగీతం; 8-30 రవి శంకర్, అలీ అక్బర్ - సితార్, సరోద్; 8-45 హిం. వా: 9-00 అం. వా: 9-15 లలితసంగీతం; 9-30 అదిభట్ల నారాయణదాస్ - కథా కాలక్షేపం; 10-30 అం. వా: 10-35 జన గణ మన - ప్రసార సమాప్తి.

హైదరాబాద్ (ఎ)

405.4 మీ. (740 కిలో సై.)
62.50 మీ (4800 కిలో సై)

ఉదయం: 6-30 వందేమాతరం; 6-40 భక్తిరంజని; 7-00 తె. వా: 7-15 విజయ వాదవలె; 7-45 సంకీర్తనం; 7-55 సూక్తి ముక్తావళి; 8-00 హిం. వా: 8-15 అం. వా; 8-30 విజయవాడవలె; 9-00 వాతావరణ సూచన ప్రసార సమాప్తి

మధ్యాహ్నం: 12-30 కార్మికుల కార్య 1-00 వనితావాణి; 1-30 అం. వా: 1-40 చిత్రనీమ; 1-50 తె. వా: 2-00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

సాయంత్రం: 5-55 స్థానిక ప్రకటనలు; 6-00 అం. వా; 6-05 ప్రాం. వా: 6-15 ఉర్దూలో కార్యక్రమం (హైదరాబాద్ - కడవలు మాత్రమే); 6-25 ముఖ్య ప్రకటనలు; 6-30 గ్రామస్థుల రేడియో గోష్ఠి; 7-00 తె. వా: 7-15 పద్యపఠనం; 7-30 లలిత సంగీతం - ఎమ్, బాలమురళీకృష్ణ; 7-45 వార్తావాహిని; 8-00 మీరు కోరిన పాటలు; 8-30 కమలా రామన్: 9-00 అం. వా: 9-15 లయవిన్యాసం; 9-30 విజయవాడవలె; 11-30 అం. వా: 10-35 వాతావరణ సూచన - జన - గణ - మన - ప్రసార సమాప్తి.

కడప

333.3 మీ. (900 కిలో సై.)
సా॥ 5-55 నుండి రాత్రి 11-35 వరకు
శనివారములు మాత్రము
సా॥ 5-55 నుండి రాత్రి 11-05 వరకు

విశాఖపట్నం

322.6 మీ. (930 కిలో సై.)
సా॥5-55 నుండి రాత్రి 10-35 వరకు

హైదరాబాద్ (బి)

283 మీ. (1060 కిలో సై.)

ఉదయం: 6-30 వందేమాతరం; 6-40 అం. వా: 6-45 సుగం సంగీత్; 7-00 జమాలుద్దీన్ ఖాద్రియా - సితార్; 7-30 ప్రసార సమాప్తి.

మధ్యాహ్నం: 2-00 శాస్త్రీయ సంగీత్; 2-10 ఉ: వా; 2-20 శాస్త్రీయ సంగీత్; 2-30 స్త్రీల కార్యక్రమం (హిందీ); 3-10 ప్రసార సమాప్తి.

రాత్రి: 8-00 జయప్రకాశ్ నారాయణ్ - ప్రసంగం (హిందీ); 8-15 రేడియో న్యూస్‌రీల్; 8-25 వాద్యసంగీత్; 8-45 హిం. వా; 9-00 చిత్ర పట్ పే; 9-15 ఉ. వా; 9-30 ఉర్దూలో కార్యక్రమము; 10-00 ప్రభా అత్రే; 10-30 జన - గణ - మన - ప్రసార సమాప్తి.

మద్రాసు - (బి)

211.3 మీ. (1420 కిలో సై.)

ఉదయం: 6-55 వందేమాతరం, మంగళ ధ్వని; 7-00 తె. వా: 7-15 సంగీతమంజరి; 7-30 ఆర్. వేదవల్లి; 8 00 హిం. వా: 8-15 అం. వా; 8-30 ప్రసార సమాప్తి.

(211-3 మీ 1420 కి. సై)

మధ్యాహ్నం: 1-00 పాశ్చాత్యసంగీతం; 1-30 అం. వా: 1-40 వాద్యగోష్ఠి; 1-50 తె. వా; 2-00 ప్రసార సమాప్తి.

211.3 మీ. (1420 కిలో సై.)

సాయంత్రం: 5-30 పాశ్చాత్యసంగీతం; 6-00 అం.వా; 6-05 ప్రాంతీయ లెయిదిగాళ్; 6-30 ప్రసిద్ధ కావ్యాలు - కేయూర బాహు చరిత్ర - ప్రసంగం; 7-00 తె. వా: 7-15 నాగర్‌కోయిల్ ఎస్. గణేశన్; 7-45 చిత్ర గానం; 8-15 రేడియో న్యూస్ రీల్; 8-25 ఇతర ప్రాంత సంగీతం; 8-45 హిం. వా; 9-00 అం. వా; 9-15 ఢిల్లీ నుండి రిలే; 9-30 పాశ్చాత్య సంగీతం; 10-30 అం.వా: 10-35 వాతావరణ సూచన - జన గణ మన - ప్రసార సమాప్తి.

భారత్‌లో ఆసియా స్కూల్ గేమ్స్

భారతస్కూల్‌గేమ్స్ ఫెడరేషన్ ప్రతిపాదన

న్యూఢిల్లీ జనవరి 4

భారత్‌లో ఆసియా - స్కూల్స్ గేమ్స్ పోటీలను నిర్వహించాలని భారత స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ప్రతిపాదిస్తున్నది.

ఈ పథకాన్ని గురించి ఫెడరేషన్ అధ్యక్షులు డాక్టరు దాసు. విద్యాశాఖ స్టేట్ మంత్రి శ్రీ భగవత్ ఝా ఆజాద్‌తోను ఢిల్లీ చీఫ్ ఎగ్జిక్యూటివ్ కౌన్సిలర్‌తోను చర్చించారు. ఈ ప్రతిపాదనవల్ల అధికారులు సుముఖతను వ్యక్తపరిచారని తెలుస్తున్నది.

ఆసియా పోటీలు జరిపాల్సిన చోటు, తేదీలను గురించి ఎరిశేలన జరుగుతున్నదని తెలుస్తున్నది.

సిడ్నీ టెస్ట్

ఆస్ట్రేలియాచే 524 పరుగులు

సిడ్నీ, జనవరి 5

ఆస్ట్రేలియా - వెస్టిండీస్‌ల మధ్య జరుగుతున్న 5వ టెస్ట్‌మ్యాచ్ 3 వ రోజున నేడు టీ సమయానికి ఆస్ట్రేలియా మొదటి ఇన్నింగ్స్‌లో 9 వికెట్ల నష్టానికి 524 పరుగులు చేసింది. వెస్టిండీస్ మొదటి ఇన్నింగ్స్‌లో 264 పరుగులు చేసింది.

డేవిస్ జట్టు భారత్ పర్యటన రద్దు

న్యూఢిల్లీ, జనవరి 4

అమెరికా డేవిస్ జట్టు భారత్ పర్యటన ప్రతిపాదన రద్దుచేయబడింది. ఈ అమెరికా డేవిస్ జట్టు ఆయుదేళ్ళ అనంతరం తిరిగి ఛాలెంజ్ కప్పును సాధించింది. ఈ జట్టు ఇప్పుడు ఆస్ట్రేలియాలో ఉంది. ఈ నెలలో కలకత్తా, న్యూఢిల్లీలలో చెకోస్లోవేకియన్ ఎగ్జిబిషన్ మ్యాచ్‌లకు ఈ జట్టు పాల్గొనటానికి ముందు ఏర్పాటు చేశారు. ఈ ప్రతిపాదన ఇప్పుడు రద్దయింది.

జపాన్‌లో పర్యటన

జపాన్‌లో పర్యటకు రావలసిందిగా తాము అమెరికా డేవిస్ జట్టును కోరామని జపాన్ టెన్నిస్ సమాఖ్య తెలియచరిచింది.

బాస్కెట్ బాల్ జాతీయ పోటీలు

కొట్టాయం, జనవరి 4

20 వ జాతీయ బాస్కెట్‌బాల్ పోటీలను కలకత్తాలో జరపాలని భారత బాస్కెట్‌బాల్ సమాఖ్య సర్వసభ్యసమితి నేడు యిక్కడ నిర్ణయించింది.

బాలురకు పురుషులకు వేర్వేరుగా జాతీయ స్థాయిలో పోటీలు జరపాలన్న ప్రతిపాదనను కౌన్సిల్ తిరస్కరించి ప్రస్తుత విధానమే కొనసాగాలని నిర్ణయించింది.

బాంకాక్‌లో జరగబోయే ఆసియా బాస్కెట్‌బాల్ పోటీలలో పాల్గొనాలని నిర్ణయించింది.

భారత జట్టును ఎన్నుకొనేందుకుగాను పంజాబ్ బాస్కెట్‌బాల్ అసోసియేషన్ చండీఘర్‌లో మే జూన్ నెలల్లో స్త్రీ ఆసియన్ ఛాంపియన్‌షిప్‌ను నిర్వహిస్తుంది.

జాతీయ వాలీబాల్ పోటీలు

తిరువనంతపురం, జనవరి 4

17 వ జాతీయ వాలీబాల్ ఛాంపియన్‌షిప్ పోటీలు పురుషుల సెమీ ఫైనల్స్‌లో నేడు పంజాబ్, మహారాష్ట్రాలు ఆడేందుకు అర్హత సంపాదించాయి.

క్వార్టర్ ఫైనల్స్‌లో పంజాబ్, మహారాష్ట్రానికి 3 స్ట్రెయిట్ గేములను, సర్వీసెస్ పశ్చిమ బెంగాల్‌ను స్ట్రెయిట్ గేములలోను ఓడించటం ద్వారా వీరు ఇందుకు అర్హులయ్యారు.

యు. పి. - ఆంధ్ర సెమీ ఫైనల్స్

తిరువనంతపురం, జనవరి 5

ఆంధ్రప్రదేశ్ జట్టు రైల్వేస్‌తో క్వార్టర్ ఫైనల్స్‌లో గెలిచింది. ఇప్పుడు ఆంధ్ర - ఉత్తర ప్రదేశ్‌తో సెమీ ఫైనల్స్ ఆడాల్సి ఉంది.

ఉత్తర ప్రదేశ్ - కేరళను 3 - 1 తో నేడు ఓడించింది. నేటి సాయంత్రం ఆంధ్ర యు. పి. ల మధ్య సెమీ ఫైనల్స్ జరుగుతాయి.

కొత్త సంవత్సరం సందర్భంగా బొంబాయిలో శివసేన. కాంగ్రెస్ కార్యకర్తలు మూడుచోట్ల ఘర్షణపడ్డారు.

సంకరజాతి విత్తనాల వల్ల సత్ఫలితాలు

డా॥ స్వామినాథన్ వివరణ

బొంబాయి, జనవరి 4

1965-66 సంవత్సరాల్లో భారతదేశంలో సంభవించిన అనావృష్టి కాలంలోను, 1968 లో సంభవించిన పాక్షిక అనావృష్టి కాలంలోను సంకరజాతి విత్తనాలు ప్రకృతి విపర్యాయాలను దాగాతట్టుకుంటాయని తేలిందని భారత వ్యవసాయ పరిశోధన సంస్థ డైరెక్టరు డాక్టర్ ఎం. ఎస్. స్వామినాథన్ భారత సైన్సు కాంగ్రెస్‌సభలో మాట్లాడుతూ చెప్పారు.

మహారాష్ట్ర, మైసూరు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లోని జలాశయ ప్రాంతాల్లో రైతులకు సంకరజాతి జొన్న వరప్రసాదంగా లభించిందని ఆయన చెప్పారు. అదే విధంగా గుజరాత్, రాజస్థాన్, హర్యానాలలో సంకరజాతి నజ్జ నత్ఫలితాల నిస్తోంది

కాలీఫ్లవర్, టొమాటో, కాబేజిమొదలైన కూరగాయల్లో కూడా యిటువంటి సంకర రకాల సృష్టి జరుగుతోందని ఆయనచెప్పారు.

సంకరజాతి విత్తనాలకు సంబంధించిన ప్రయోగాలు జపాన్‌లో విరివిగా జరుగుతున్నాయనీ, కొద్ది సంవత్సరాల్లోనే అవి వ్యాపార రీత్యా సాగుచెయ్యటానికి అందుబాటులోకి వస్తాయనీ, వాటిని వాడిన నాడు, కనీసం 25 శాతం వంట పెరుగుతుందనీ డాక్టర్ స్వామినాథన్ చెప్పారు.

జనవరి 9 న స్వర్ణకారుల అసమ్మతి ప్రదర్శనలు

శ్రీ భట్టాచార్య ప్రకటన

విజయవాడ, జనవరి 4

జనవరి 9 వ తేదీన అసమ్మతి ప్రదర్శనలు ప్రతి గ్రామాన జరపాలనీ నమాచే కాలుజారిన తీర్మానాలను ప్రకటిస్తానికి. అఖిల భారత స్వర్ణకారుల సంఘానికి, రాష్ట్ర సంఘానికి ఎంపాలని స్వర్ణకారులకు విజ్ఞప్తి చేస్తూ ఆంధ్రప్రదేశ్ స్వర్ణకారుల సంఘ ప్రధాన కార్యదర్శి శ్రీ ఎస్. జె సి. భట్టాచార్య క్రింది ప్రకటన చేస్తున్నారు;

స్వర్ణకారులను అగచాట్ల పాలైన "స్వర్ణ నియంత్రణ" అమలులోకి వచ్చిన జనవరి 9 వ తేదీ స్వర్ణకారులందరికీ ఒక విషాద దినంగా పరిగణింపబడింది. గత 5 వంవత్సరాలుగా గ్రామగ్రామంలోనూ అసమ్మతి ప్రదర్శనలు జరపబడ్డాయి. అలాగే ఈ సంవత్సరం జనవరి 9 వ తేదీనమూడా, స్వర్ణ నియంత్రణ పట్టాన్ని భారతప్రభుత్వ స్వర్ణకార నియంత్రణ విధానంపట్ల సమ్మతి సూచకంగా ప్రతిగ్రామంలో అసమ్మతి ప్రదర్శనలు జరపాలనీ, సభలుజరిపి, సభా తీర్మానాలనకళ్ళను పైనపేర్కొన్న విధంగా వంపాలని స్వర్ణ కారులందరికీ విజ్ఞప్తి చేస్తున్నాను.

జనగామ రైతుసంఘ సభ్యుల సమావేశం

జనగామ, జనవరి 3

జనగామలో గతనెల 27 వ తేదీన స్థానిక రైతుసంఘ సమావేశం శ్రీ ఆర్. మల్లారెడ్డి అధ్యక్షతన జరిగింది.

సమావేశానికి 50 మంది సభ్యులు హాజరయ్యారు. తాలూకా కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ జి. మోహన్‌రెడ్డి యీ సమావేశానికి హాజరై రైతుసంఘ అవశ్యకతను వివరించారు.

తాలూకా కమ్యూనిస్టు సమితి కార్యవర్గ సభ్యులు శ్రీ ఆర్. లక్ష్మయ్య స్థానిక సమస్యలపై మాట్లాడారు.

సంఘం సభ్యత్వాన్ని పెంచేందుకు కృషిచేయాలని శ్రీ ఆర్. మల్లారెడ్డి విజ్ఞప్తి చేశారు.

జౌళి వేతనబోర్డు సిఫార్సులకు ప్రభుత్వ ఆమోదం?

న్యూఢిల్లీ, జనవరి 4

జౌళి వేతనబోర్డు సిఫార్సులను కేంద్ర ప్రభుత్వం అంగీకరించవచ్చునని అభిజ్ఞ వర్గాల ద్వారా తెలుస్తున్నది.

జౌళి పరిశ్రమలో కొంత భాగం యిబ్బందులు పడుతున్నా యీ సిఫార్సులు భారం యింత రానంతటివి గావని తెలుస్తున్నది. సిఫార్సుల వల్ల 0.5 శాతం మాత్రమే అధికంగా వ్యయం అవుతుంది.

రక్తకన్నీరు నాగభూషణానికి సన్మానం

తెనాలి, జనవరి 3

స్థానిక భారత-సోవియట్ సాంస్కృతిక సంఘం, వర్ణణ కళాకారుల సంఘం ఆధ్వర్యాన రక్తకన్నీరు ద్వారా ఖ్యాతిగాంచిన శ్రీ నాగభూషణానికి ఈనెల 1 వ తేదీన తెనాలిలో సన్మానంజరిగింది.

సన్మానసభకు శ్రీ దొప్పలపూడి సాంబశివరావు అధ్యక్షత వహించారు. సినీ రచయిత శ్రీ బొల్లిముంత శివరామకృష్ణ, మున్సిపల్ కౌన్సిలర్ శ్రీ ఈశ్వర సాంబశివరావు, కమ్యూనిస్టు నాయకులు శ్రీ లోకం వెంకటేశ్వరరావుగారు శ్రీ నాగభూషణం కళాసేవను గురించి మాట్లాడారు.

శ్రీ వేమెండ్ల కోటేశ్వరరావు మానపత్రసమర్పణ చేశారు.

కేరళలో ముస్లిం జిల్లాల ఏర్పాటు

ప్రభుత్వ దృఢ నిర్ణయాన్ని వివరిస్తూ శ్రీ నంబూద్రిపాద్

హైదరాబాదు, జనవరి 4

ముస్లిం మెజారిటీ జిల్లాను వ్యతిరేకించే హిందూ మహోన్మాదుల అభ్యంతరాలను లక్ష్యపెట్టేది లేదని కేరళ ముఖ్యమంత్రి శ్రీ నంబూద్రిపాద్ నేడు యిక్కడ పత్రికల వారితో అన్నారు.

ముస్లిం మెజారిటీ జిల్లాల ఏర్పాటును వ్యతిరేకించే వారికి మిగతా హిందూ మెజారిటీ జిల్లాలుల్లో అభ్యంతరం ఏమీలేదనీ అటువంటి సమయంలో ముస్లిం మెజారిటీ జిల్లాల ఏర్పాటును ఎందుకు వ్యతిరేకించాలో తనకు అర్థం కావటంలేదని ఆయన చెప్పారు.

జిల్లాల పునర్వ్యవస్థీకరణ మనదేశానికి కొత్తదేమీకాదని ఆయన అన్నారు.

దక్షిణరాష్ట్రాల సమాచారమంత్రుల సమావేశంలో పాల్గొనేనిమిత్తం శ్రీనంబూద్రిపాద్ యిక్కడికి వచ్చారు.

మతసంబంధమైన పత్రికలపై అంక్ష విధించే కేంద్రప్రణాళికను బాలాగ్రాగ్రతగా పరిశీలించాలనీ కేరళ రాష్ట్రానికి సంబంధించిన వరకు మత సంబంధమైన రాతలనురాసే పత్రికలపై శాసనబద్ధమైన చర్య తీసుకునే అవసరం లేదని ఆయన అన్నారు.

రాష్ట్రంలోని సేనల విషయం పత్రికల వారు ప్రస్తావించగా ఇది చుక్కకు చెడ్డ పేరు పెట్టి ఉరితీసే ప్రయత్నమేననీ, సేనలు కేవలం వాలంటరీ సంస్థలకొత్త పేరు మాత్రమేననీ, 40 సంవత్సరాల నుండి దేశమంతటా అవి బాలవరకు రాజకీయపార్టీల అంగాలుగా పని చేస్తున్నాయనీ అయితే 1968 లో వాటి పట్ల విచిత్రమైన పెడధోరణులు కేరళలో లేవనీయటం జరుగుతున్నదని ఆయన చెప్పారు.

ఆలిండియా రేడియో ప్రసార కార్యక్రమంలో మళయాళం ప్రసార సమయాన్ని తగ్గించినందుకు తమ ప్రభుత్వం ఆనంతృప్తినీ, వ్యతిరేకతను తెలియజేసిందని ఆయన చెప్పారు.

వ్యవసాయ సమాచార బులెటిన్ ప్రసారం

హైద్రాబాదు రేడియోనుండి

హైదరాబాద్, జనవరి 4

వ్యవసాయంలో వస్తున్న అత్యంత అధునిక సాంకేతిక సాగుపద్ధతులకు సంబంధించిన పరిజ్ఞానాన్ని ఆంధ్రరైతులకు ఏరోజుకారోజు అందజేసేందుకుగాను 'వ్యవసాయ సమాచార బులెటిన్'ను హైదరాబాదు ఆకాశవాణి కేంద్రంలో, ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ విశ్వవిద్యాలయం ఉపాధ్యక్షులు శ్రీ ఒ. పుల్లారెడ్డి నూతనసంవత్సర కానుకగా నిన్న ప్రారంభించారు.

వ్యవసాయ విశ్వవిద్యాలయం తయారు చేసిన అయిదు నిమిషాల బులెటిన్ రోజూ ఆకాశవాణిలో సాయంత్రం 6-25 నుండి ప్రసారమవుతుంది.

భారతదేశానికి ధాన్యాగారం వంటి ఆంధ్రప్రదేశ్‌లో యీ బులెటిన్ ప్రసార ప్రారంభం మిక్కిలి సముచితమైన విషయమని కేంద్ర రేడియో సమాచార మంత్రి శ్రీ కె. కె. షా సమావేశానికి అధ్యక్షత వహిస్తూ చెప్పారు.

హెక్టు దిగుబడి పెంచే విత్తనాల మూలంగా వ్యవసాయరంగంలో పెద్ద విప్లవం వచ్చిందనీ యీ నూతన పరిస్థితుల్లో వ్యవసాయదారులకు అవసరమైన మార్గదర్శకత్వాన్ని యీ బులెటిన్ యిస్తుందని తాను ఆశిస్తున్నాననీ శ్రీ షా అన్నారు.

వ్యవసాయదారులకు అవసరమైన సమాచార ప్రసారావకాశం ఒక వ్యవసాయ విశ్వవిద్యాలయానికి కల్పించబడటం భారతదేశ చరిత్రలో అపూర్వమైన విషయమని శ్రీ పుల్లారెడ్డి పేర్కొన్నారు.

సమావేశంలో కేంద్ర ఉపమంత్రి శ్రీమతి నందినీ శతపథి రాష్ట్ర సమాచార మంత్రి శ్రీ కొండా లక్ష్మణ బాపూజీలు కూడా పాల్గొన్నారు.

దేవరకోట పాఠశాలలో ఆటల పోటీలు సమాప్తి

దేవరకోట, జనవరి 3

దేవరకోట పంచాయతీ సమితి ఎలిమెంటరీ పాఠశాలలో ఈనెల 1 వ తేదీన స్కూల్స్ జూనియర్ డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ శ్రీ ఎ. రంగారావు ఆధ్వర్యాన ఆటల పోటీలు జరిగాయి.

ఆటలలోను, విద్యలోను, హాజరులోను గెలుపొందిన బాల బాలికలకు గ్రామ సర్పంచ్ శ్రీ దోనేపూడి దలమయ్య బహుమతులిచ్చారు.

కంపెనీల నుండి చందాలు

గుంజటంలో కాంగ్రెస్ ఘనత: ఆరు సంవత్సరాలలో రు. 205 లక్షలు స్వాహా

న్యూఢిల్లీ, జనవరి 4

1962 మార్చి నుండి 1968 ఫిబ్రవరి 28 వ తేదీ వరకు కంపెనీల నుండి రు. 2.05 కోట్లను విరాళాల రూపంలో స్వీకరించి కాంగ్రెస్ పార్టీ అగ్రస్థానంలో వుంది.

కాంగ్రెస్ అనుబంధ సంస్థలైన ఐ ఎన్ టి.యు.సి.రాష్ట్రకాంగ్రెస్‌నాయకుల అధీనంలో వున్న సంస్థలుముట్టిన చందాలు ఈ లెక్కల్లోకి రాలేదు.

స్వతంత్ర పార్టీకి ఇదే కాలంలో రు. 48 లక్షలు ముట్టాయి. జనసంఘానికి రు 1.20 లక్షలు గిట్టాయి.

దేశంలో పెద్ద రాజకీయపార్టీ అయిన భారత కమ్యూనిస్టుపార్టీకి కంపెనీల నుండి రు. 8753 - మాత్రమే ముట్టాయి రాష్ట్ర స్థాయిలోవున్న పార్టీలలో మహారాష్ట్ర గోమంతక్ పార్టీకి రు 2 75 లక్షలు, పి ఎస్ పి; ఎస్. ఎస్. పి. పార్టీలకు వరుసగా రు 66 607, రు. 24.50 లు అందాయి

మరొక ఆసక్తిదాయకమైన విషయమేమంటే ఈ విరాళాలు కంపెనీలనుండి పాకిస్తాన్ ముస్లింలీగ్‌కు రు 17.27 అందాయి.

కొండ చరియ కూలి 7 గురి దుర్మరణం

కొచ్చిన్, జనవరి 4

గత గురువారం రాత్రి ఎలందేశం వద్ద కొండచరియ విరిగి ఒక తేదీలో జరిగిన ఘటనలో 8 మంది గుడిసెపై పడగా అందులోని 8 మంది కుటుంబ సభ్యులలో 7 గురు దనిరోయారని పోలీసులు తెలియ చేశారు.

విషాదకరంగా గాయపడ్డ మూడుసంవత్సరాల పసిబిడ్డను అసుపత్రికి తరలించారు.

ఈ విషాద ఘటన పేలుడువల్ల జరిగిందనీ, గుడిసెకు నేలమట్టముయిందని తెలియవచ్చింది.

థాయ్‌లో సోవియట్ దౌత్యవ్యవహర్తపై హత్యాప్రయత్నం

బ్యాంకాక్, జనవరి 4

బ్యాంకాక్ (థాయ్‌లాండ్)లో నిన్న సాయంత్రం సోవియట్ దౌత్య వ్యవహర్త వ్లాదిమిర్ త్రెపోరెట్టపై హత్యా ప్రయత్నం జరిగింది.

ఆయన నిన్న సాయంత్రం మరో 6 గురితో కలసి రాయబార కార్యాలయ ఆవరణలో ఆడుకొంటూ వుండగా గుర్తుతెలియని ఎవరో ఒకవ్యక్తి సోవియట్ రాయబారిపై కాల్పులు జరిపాడు. ఈ కాల్పుల ఫలితంగా ఆయన కుడిచేతిలో తుపాకీతూటా దూరి గాయపడ్డాడు.

సోవియట్ రాయబారిని హత్యచేయడం కోసమే హంతకుడు కాల్పులు జరిపినట్లు పోలీసులు దృఢీకరించారు.

సభలు - సమావేశాలు

మైలవరం సమితి రాజకీయ పారశాల కుంటుముక్కల గ్రామంలో ఈ నెల 18 19 20 తేదీలలో జరుగుతుంది. ఉపాధ్యాయులుగా శ్రీయుతులు మైనేని లక్ష్మణస్వామి. కతంనేని అచ్యుతరామయ్య. జె ఎస్ ఆర్. శాస్త్రి దానరి నాగభూషణం హాజరవుతారు.

* * *

కృష్ణాజిల్లా కమ్యూనిస్టు సమితి కార్యవర్గ సమావేశం ఈ నెల 11వ తేదీన ఉదయం 10 గంటలకు విజయవాడ పార్టీ కార్యాలయంలో జరుగుతుంది.

చాపల్లి చెరువు లోతట్టు సాగుదార్లపై భూస్వాముల దౌష్ట్యం

వరంగల్, జనవరి 4

వరంగల్ జిల్లా, చాపల్లి గ్రామంలో చెరువు లోతట్టు సాగుదార్లపై, వ్యవసాయ కార్మికులపై శ్రీ ఎం. లింగారెడ్డి నాయకత్వాన భూస్వాములు చేస్తున్న దౌర్జన్యాన్ని అరికట్టి వ్యవసాయ కార్మికులకు న్యాయం చేకూర్చాల్సిందిగా గ్రామ వ్యవసాయ కార్మిక సంఘం ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తూ ఒక తీర్మానం చేసింది.

చాపల్లిగ్రామ వ్యవసాయ కార్మికసంఘ కార్యకర్తల సమావేశం శ్రీ జి సాయిలు అధ్యక్షతన గత నెల 31 వ తేదీన జరిగింది.

తాలూకా వ్యవసాయ కార్మిక సంఘ కార్యదర్శి శ్రీ యం. మహబూబ్, జిల్లా కమ్యూనిస్టు సమితి సభ్యులు శ్రీ కె. రామల్లు ఈ సమావేశానికి హాజరయ్యారు. వ్యవసాయ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలపై. మనకర్తవ్యాలను వివరించారు. సంఘ బలపరచ, సభ్యత్వ పునరుద్ధరణ ఆవశ్యకతను గూర్చి వివరించారు.

తుపానుబాధితులకు రాష్ట్ర మంత్రి హామీ

ఇచ్చాపురం, జనవరి 4

తుపానుకు పాడ్రగోలేందుకు భూగర్భజల సంపత్తినీ, కాలవద్వారా లభ్యమయ్యే నీటిని విరివిగా ఉపయోగించాలని తుపానుకు గురియైన శ్రీకాకుళంజిల్లాలోని నరసన్నపేట, సోంపేటలలో జరిగిన సభలలో నిన్న రాష్ట్ర రెవిన్యూమంత్రి శ్రీ వి. బి. రాజు అన్నారు.

తుపాను బాధితులకు సహాయార్థం రాష్ట్రం తక్షణమే రు. 15 లక్షలు మంజూరు చేసిందనీ, ఇంకా కొంత మొత్తాన్ని కేంద్రం నుండి ఆశిస్తున్నామని ఆయన చెప్పారు.

ప్రస్తుత సంవత్సరంలో కరువు నివారణకు రు. 12 కోట్లు ఖర్చుపెట్టామనీ ఇతర జిల్లాలనుండి ఆహారధాన్యాలను సరఫరా చేస్తామని హామీ యిస్తూ బ్లాక్‌మార్కెటుదార్లను ప్రోత్సహించవద్దని ఆయనచెప్పారు.

మానవ కల్పిత సమస్యలను వివరిస్తూ ఆయన గిరిశనుల సమస్యల పరిష్కారానికి వారికి కల్పించిన సౌకర్యాల అమలుకు స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లను ఏర్పాటు చేశామనీ ఇంతవరకు 15 వేల ఎకరాల భూమికిపట్టాయిచ్చామని ఆయన వివరించారు

తుపానులను సైతం తట్టుకోగలిగిన సోవియట్ నౌక

మాస్కో, జనవరి 4

తుపానుల్లో సైతం ఎటువంటి ఒడిదుడుకులూ లేకుండా ఎయారాన్నీ, కార్యకలాపాలనూ కొనసాగించగల 'ఎక్స్‌పెరిమెంట్' అనే కొత్తరకం చేపలు పట్టే నౌకను సోవియట్ యూనియన్ యిటీవలనే తయారు చేసిందనీ, మొదటి పరీక్షలో అది విజయం సాధించిందనీ "సోవియట్ రష్యా" అనే వార్తాపత్రిక నిన్న ప్రకటించింది.

ఈ నౌక ఎడుపయాస్తున్న పెనుతుపాను ఉత్తర అట్లాంటిక్ మహాసముద్రంలో యిటీవలనే సంభవించిందనీ, ఆ సందర్భంలో 'ఎక్స్‌పెరిమెంట్' నౌక, నౌకా సిబ్బందీ కూడా ఎటువంటి ఒడిదుడుకులూ లేకుండా యథాప్రకారంగా తమ పనిపాట్లను చేసుకోగలిగారని ఆ వార్త తెలిపింది. అదే సమయంలో యితర నౌకల కదలికలు స్తంభించి పోయాయనీ, సిబ్బందిలో ఒక్క పురుగుకూడా దెక్కుపైకి లేవనీ రేడియో పేర్కొంది.

'ఎక్స్‌పెరిమెంట్' నస్తురం బేరెంట్స్ సముద్రంలో విహరిస్తూ మరో పెనుతుపానులో మరో పరీక్షకోసం ఎదురుచూస్తోంది.

గత నెల 31 వ తేదీన ఇబ్రహీంపట్నంలో టెలిఫోన్ ఎక్స్ఛేంజీని తెరచారు.

ఆంధ్ర అంతటా కనుపించిన అద్భుత ఫలితాలవల్ల సుఫల

అన్ని పంటలకూ అమోఘమైన ఎరువని రుజువైంది!

ఖారిఫ్ పంటలు అనూహ్యమైన దిగుబడి నిచ్చాయని రైతులంటున్నారు. దీనికి కారణం సుఫల[అమోనియం నైట్రేట్ ఫాస్ఫేట్] అని సగర్వంగా చెబుతున్నారు. అవును, సుఫల సాటిలేని మేటి రసాయనపు ఎరువు! అన్ని పైర్లకూ పనికి వస్తుంది.

సుఫలను అధిక పరిమాణంలో ఒక్క సంవత్సరం వాడి చూడాలి. వరి, చెరకు, జొన్న, వేరుశనగ, పొగాకు, మిరప–ఒకటేమిటి – పలురకాల పైర్లనూ పోషించటంలో మేటి ఎరువని రుజువైంది. పంటపైర్లకు సుఫల సంపూర్ణ పోషకాహారం. ఎట్టి భూములలోనైనా నిస్సందేహంగా వాడవచ్చు.

ఖారిఫ్ పంటకాలంలో సుఫల పత్పలితాలను చూచి రైతులు ఉప్పొంగి పోయారు. కనుకే రాబి పంటలకు కూడా సుఫలనే వాడాలని నిశ్చయించుకున్నారు. అందుకే ముందుగానే సుఫలనుకొని నిల్వ చేసుకొంటున్నారు.

పైర్లు యేపుగా, ఆరోగ్యప్రదంగా పెరగటానికి, పసిడి పంటలు పండటానికి సుఫలను వాడండి.



సుఫలా

ప్రాంతీయ ఆఫీసు
ది ఫెర్టిలైజర్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్, ట్రాంబే యూనిట్
6-10-173, పరేడ్ మైదాన్ రోడ్డు, హైదరాబాద్. ఫోను: 87616